# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 274, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -01 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం కావాలో స్పీకర్ చెప్పాలి: సుప్రీంకోర్టు



- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై కౌశిక్ రెడ్డి పిటిషన్
- ఎమ్మెల్యేలపై తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదన్న కౌశిక్ రెడ్డి న్యాయవాది
- ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చామన్న అసెంబ్లీ కార్యదర్శి న్యాయవాది
- తదుపరి విచారణను వారం రోజులకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు

## రథ సప్తమి సందర్భంగా సిఫారసు లేఖల దర్శనాలు పూర్తిగా రద్దు: టీటీడీ



- ఫిబ్రవరి 4న రథసప్తమి
- 2 లక్షల మందికి పైగా భక్తులు తిరుమల వస్తారని అంచనా
- తిరుమలలో టీటీడీ పాలకమండలి సమావేశం

## హైదరాబాద్‌లో గులియన్ బారే సింద్రోమ్ కేసు




హైదరాబాద్ : దేశవ్యాప్తంగా గులియన్ బారే సింద్రోమ్ కేసులు నమోదు అవుతుండటంతో ఆందోళన కలిగిస్తోంది. తాజాగా మహారాష్ట్రలోని పూణె జిల్లాలోని ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో గులియన్-బారే సింద్రోమ్ తో బాధపడుతున్న 36 ఏళ్ల వ్యక్తి మరణించాడు. రాష్ట్రంలో అనుమానిత జీబీఎస్ వ్యాధితో మరణించిన వారి సంఖ్య మూడుకు చేరుకుంది.

# ఓవర్ కాన్ఫిడెన్స్ వద్దు: చంద్రబాబు

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎన్‌డీఏ కూటమి నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజేంద్రప్రసాద్, రాజశేఖర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలన్న సీఎం
- ఎన్‌డీఏ పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పనిచేయాలని సూచన
- ఇటీవలే తెలుగు రాష్ట్రాల ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల




అమరావతి : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎన్‌డీఏ కూటమి భాగస్వామ్య నేతలకు చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజేంద్రప్రసాద్, రాజశేఖర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్‌డీఏ పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పనిచేయాలని సూచించారు. ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందన్నారు. రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని మనం చెప్పట్లేదని పేర్కొన్నారు.

## లోక్‌సభ ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టిన మంత్రి నిర్మలా సీతారామన్



2లో

- బడ్జెట్ కు ముందు ఆర్థిక సర్వేను ఉభయసభల ముందు ప్రవేశపెట్టడం ఆనవాయతీ
- మొదట 1950-51 సంవత్సరం నుంచి బడ్జెట్‌తో పాటే ఆర్థిక సర్వే
- 1960 తర్వాత బడ్జెట్‌కు ఒకరోజు ముందు ఆర్థిక సర్వే ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలు

## కాంగ్రెస్ పార్టీది బురద రాజకీయం: 'నీళ్లు-నిజాలు' రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత



- మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా గోదావరి వరదను తట్టుకుందన్న కవిత
- కేసీఆర్ పూర్తి చేసిన ప్రాజెక్టుల్లోని మిగిలిన పనులను పూర్తి చేయాలని హితవు
- కేసీఆర్‌ను శత్రువులా భావించవద్దని రేవంత్ రెడ్డికి హితవు

## పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం...



- 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చామన్న రాష్ట్రపతి
- భారత ఏఐ మిషన్ ను ప్రారంభించామని వెల్లడి
- 3 కోట్ల మందిని లక్ పతి దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్న రాష్ట్రపతి

## ఈ దఫా పార్లమెంట్ సెషన్ ఒక విధంగా విశిష్టమైనది

న్యూఢిల్లీ : పార్లమెంట్ సెషన్ ప్రారంభం కావడానికి ముందు దేశంలో 'అగ్గి రగిల్చేందుకు' బహుశా 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారంచెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ముందు విలేకరులతో మాట్లాడిన ప్రధాని మోడీ ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరారు. 2014 దరిమిలా ప్రతి సెషన్‌కు ముందు ఏదో ఒక అలజడి రేకెత్తించేందుకు విదేశాల్లో కొందరు సిద్ధంగా ఉండేవారని, అటువంటి యత్నాలను ఎగసనదోసేవారికి ఇక్కడా కొరత ఉండేది కాదని ఆయన ఆరోపించారు. (బహుశా 2014 తరువాత మొదటిసారిగా పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ఒకటి రెండు రోజుల ముందు విదేశాల నుంచి అగ్గి రగిల్చేందుకు ఎటువంటి యత్నమూ జరగలేదు' అని అన్నారు. 'విదేశాల్లో ఎక్కడ నుంచీ అగ్గి రగిల్చే యత్న ఏదీ జరగకనపోవడం గల పది సంవత్సరాల్లో మొదటిసారిగా చూస్తున్నాను' అని ప్రధాని చెప్పారు.తన ప్రభుత్వం మూడవ విడత శనివారం



వివరాలు 2లో..

# ఉస్మానియా కొత్త ఆస్పత్రికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

## ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనాలు ఇలా.. నవ శకం షురూ

- నూతన ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మించనున్నారు.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు సేవలందించిన ఉస్మానియా ఆసుపత్రి
- రోజూ 5 వేల మంది ఓపీ రోగులను చూసేలా వైద్యులు అందుబాటులోకి రానున్నారు



2లో

హైదరాబాద్ : : రాష్ట్ర ప్రజలకు అత్యాధునికి వైద్య సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇతర మంత్రులతో కలిసి ఆస్పత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రి అఫ్జల్ గంజ్ లో ఉన్న విషయం అందరికీ తెలిసిందే.

## రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ కామెంట్... బీజేపీ ఆగ్రహం



- ప్రసంగం చివరికి వచ్చేసరికి రాష్ట్రపతి అలసిపోయారన్న సోనియా గాంధీ
- సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన బీజేపీ ఎంపీ
- రాష్ట్రపతిని ఉద్దేశించి ఇలాంటి వ్యాఖ్యలు సరికాదన్న ఎంపీ

# నమ్మి ఓటేస్తే ప్రజలను నట్టేటా ముంచారు..

## నేను కొడితే మామూలుగా ఉండదు: రేవంత్ ప్రభుత్వానికి కేసీఆర్ వార్నింగ్

- మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానన్న కేసీఆర్
- రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయని విమర్శ
- ఎవడో చెప్పిన మాటలు విని ప్రజలు ఓటేశారని వ్యాఖ్య



2లో

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కొడితే మామూలుగా కాదు.. గట్టిగా కొట్టడం తన అలవాటన్నారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని..

## మేం రాగానే అధ్యాపకుల పదవీ విరమణ వయస్సు పెంచాం



- మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న సీఎం
- బడ్జెట్‌లో విద్యాశాఖకు రూ.21 వేల కోట్లు కేటాయించామని వెల్లడి
- అధికారంలోకి వచ్చిన 55 రోజుల్లోనే డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తి చేశామన్న సీఎం

హైదరాబాద్ : తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశ్వవిద్యాలయాల అధ్యాపకుల పదవీ విరమణ వయస్సును పెంచామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ గురించి మాట్లాడే అర్హత వైసిపి పార్టీకి లేదు



మడకశిర (జనం రిపోర్టర్ ):టిఎన్ఎస్ఎఫ్ మడకశిర నియోజవర్గ అధ్యక్షుడు జవనడుకు రంగ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్యార్థులను దగా చేసి నేడు కపటనాటకలాడుతూ ఫిబ్రవరి 5న వైసీపీ చేపట్టిన ఫీజు పోరు కార్యక్రమం పేద విద్యార్థులు చదువు ఉద్యోగాలు రాజశేఖర్ రెడ్డి పెట్టిన భిక్ష అని వాగుతున్న జోగి మాటలకు అర్థం ప్రజలు బిక్షగాల్లనేనా ప్రజలను బిక్షగాల్లతో పోలుస్తున్న వైసిపి నేతలకు అసలు నాయకులుగా కొనసాగే అర్హత ఉందా గతంలో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విద్యా జీవనగా మార్చి తామేదో కొత్తగా ఈ పథకాన్ని సృష్టించినట్లు ప్రచారం చేసుకున్నాడు గతంలో విద్యార్థుల తరఫున పూర్తి ఫీజులు నేరుగా కళాశాల యజమానాలకే ప్రభుత్వం అందజేసింది కానీ జగన్ రెడ్డి మాత్రం ప్రచారార్భాటంతో విద్యా దీవెనలు,విద్యార్థులని వారి తల్లిదండ్రులను మోసం చేసింది వాస్తవం కాదా ఆ ఇచ్చేది కూడా పోనీ సకాలంలో ఇచ్చాడా అంటే ఎప్పుడు ఖాతాలో ఎప్పుడు వేసేవాడో తెలియదు కళాశాల యజమానిలో విద్యార్థులను వేధించాయి కొన్నిచోట్ల హాల్ టికెట్లు నిలిపివేసి పరీక్షలు రానివ్వకుండా విద్యార్థులను ఇబ్బంది గురి చేసింది వైఎస్ఆర్సీపీ నే అని పేర్కొన్నారు విద్యార్థి దీవెన అని గొప్పలు చెప్పి తల్లిదండ్రులతో అప్పులు చేయించి విద్యార్థులను ముప్ప తిప్పలు పెట్టివారిని మానసిక సోభ పెట్టింది జగన్మోహన్ రెడ్డి నే వైసీపీ ప్రభుత్వం పెట్టిన బకాయిల వలన డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ ఐటి ఇతర కోర్సులు పూర్తి చేసిన ఉన్నత విద్య చదివే అవకాశం లేక పలువురు ఉద్యోగ అవకాశాలు కోల్పోయి మరికొందరు విద్యార్థులు సతమతమయ్యారు ఏ మొహం పెట్టుకొని మళ్ళీ ధర్నా చేస్తున్నారు మీ కపటనాటకాలు ఇంకా ఎన్నాళ్ళు ఈ రాష్ట్రంలో మీ దరిద్రపు పాలనలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రాకపోవడంతో 2022లో శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన యువతి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ముందే కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించింది వాస్తవం కాదా టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు జవనడుకు రంగ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు

## వివరాల్లోకి వెళ్లగా కొత్తవలస ఆర్టీసీ కాంప్లెక్స్ బయట రోడ్డు వద్ద ఇద్దరు వ్యక్తులు



(జనం రిపోర్టర్ ): అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ ఉన్నట్లు ఎస్సై సుదర్శన్ గారికి వచ్చిన సమాచారం ప్రకారం ఎస్సై గారు తన సిబ్బంది మధ్యవర్తులను తీసుకొని కాంప్లెక్స్ రోడ్డు వద్దకు వెళ్ళగా ఇద్దరు వ్యక్తులు రెండు బ్యాగులు పట్టుకొని పారిపోతూ పోలీసు వారు పట్టుబడినట్లు సదురు ఇద్దరు వ్యక్తులు వద్ద రెండు బ్యాగుల్లో రెండు కేజీలు రెండు కేజీలు గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు ఇద్దరు వ్యక్తులను విచారణ చెయ్యగా ఆ ఇద్దరు వ్యక్తుల పేర్లు 1అరవ ప్రవీణ్ కుమార్%o%/0 శివయ్య తిరుపతి 2 కావడి మధుసూదన్ కొండయ్య కడప అని ఆ ఇద్దరు వ్యక్తులు స్నేహితులని ఆ ఇద్దరు వ్యక్తులు తిరుపతి నుండి ఒరిస్సా రాష్ట్రం పాడువ గ్రామం వెళ్లి అక్కడ గుర్తుతెలియని వ్యక్తి వద్ద పదివేల రూపాయలు నాలుగు కేజీల గంజాయి కొనుక్కొని వారి వారి బ్యాగల్లో పెట్టుకుని అరకు నుండి ఆర్టీసీ బస్సులో వచ్చి కొత్తవలస బస్ స్టాప్ లో దిగి బస్టాప్ ఎదురుగా ఉన్న హొటల్లో భోజనం చేసి తిరిగి తిరుపతి వెళ్ళటం గాను విశాఖపట్నం రైల్వే స్టేషన్ కు వెళ్ళిపోదామని కొత్తవలస ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్నట్లు ఇంతలో పోలీసు వరకు పట్టుబడినారు కొత్తవలస తాసిల్దార్ గారు సమక్షంలో ఇద్దరు వ్యక్తులు వద్ద మొత్తం నాలుగు కేజీల గంజాయి రెండు సెల్ ఫోన్లను ఎస్ఐ గారు సీజ్ చేసి కేసు నమోదు చెయ్యగా కొత్తవలస సర్కిల్ ఇన్స్పెక్టర్ గారైన సిహెచ్ షణ్ముఖరావు గారు దర్యాప్తు చేసి గంజాయితో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను ఈ దినం కొత్తవలస కోర్టు కొత్తవలస కి రిమాండ్ నిమిత్తం తరలించారు

## డిపాజిట్ ఖాతాల గురించి ప్రజలు తెలుసుకోవాలి




ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):ప్రజలు డిపాజిట్ ఖాతాల గురించి తెలుసుకోవాలని అదేవిధంగా ఆన్ లైన్ మోసాలపై అలాగే సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని ఆర్బిఐ ఎడ్యుకేషనల్ అవేర్నెస్ వర్క్ షాప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వర్క్ షాప్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులు డిపాజిట్ ఖాతాలను తెలుసుకోవాలన్నారు, ఏటీఎం వాడేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, ప్రతి పౌరుడు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి భీమా యోజనలో నమోదు చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సై నరేందర్, ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ అబ్బాస్ అలీ, ప్రాజెక్టు మేనేజర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్స్ ఉపయోగించేటప్పుడు కస్టమర్లు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని లేని పక్షంలో మోసాలకు గురవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ వస్తానయ్య, సీనియర్ అసిస్టెంట్ ప్రిన్సిపాల్ గోపాల్, కోఆర్డినేటర్, బీచుపల్లి, డిసీసీ బ్యాంకు మేనేజర్ నబీ తోపాటు సీసీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్ గోడపత్రిక విడుదల



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):రామ్ రెడ్డి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తేదీ 04/02/2025 మంగళవారం రోజున అమరచింతలోని దేశాయ్ మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి అమరచింత నందుకందూరు రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి లయన్స్ క్లబ్ మహబూబ్నగర్ వారి సహకారంతో ఉదయం 10.00 నుండి 1.00 గంటల వరకు 50 సంవత్సరాల పైబడి దృష్టి మందగించి క్యాటరక్టు ( మోతి బిందు)లతో బాధపడే వారిని గుర్తించి అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రవికుమార్ ఉచిత కంటి ఆపరేషన్ సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు.

## అమరచింత మునిసిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం రవిబాబు



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):వనపర్తి జిల్లా అమరచింత మున్సిపల్ కమిషనర్ గా ఎం రవిబాబు శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన నూరుల్ నజీబ్ మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపల్ కమిషనర్ గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన ఎం రవిబాబు ఆయన స్థానంలో అమరచింత మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మునిసిపాలిటీ అభివృద్ధి కోసం ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

## ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి...

### స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 31. రాబోయే గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి



సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో డిపిఓ వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్, హౌసింగ్ ఈ ఈ రాజేశ్వర్, ఎన్నికల నోడల్ అధికారులు, డి ఎల్ పి ఓ లు, ఎంపీడీవో లు, ఎంపీవోలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమరచింత మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను సన్మానించిన కేటీఆర్



అమరచింత (వనపర్తి ప్రతినిధి) (జనం రిపోర్టర్ ):బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ చైర్మన్లు, చైర్ పర్సన్లు గా విజయవంతంగా పదవి బాధ్యతలు నిర్వహించిన మాజీ ప్రజా ప్రతినిధులను శుక్రవారం తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి కేటీఆర్ ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో అమరచింత మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ దంపతులను కేటీఆర్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి మెమెంటోను అందజేశారు. ప్రజా ప్రతినిధిగా అమరచింత మునిసిపాలిటీ అభివృద్ధి కోసం కృషిచేసిన మంగమ్మ నువ్వు కేటీఆర్ అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ లో మాజీ ప్రజాప్రతినిధులను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తమరు సన్మానించిన కేటీఆర్ కు మంగమ్మ నాగభూషణం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## రామగుండం నియోజకవర్గం అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి పలు విషయాల గురించి చర్చించిన

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 31. హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో కలసి, రామగుండం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయలని కోరిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు రామగుండం లో అమలు చేస్తున్న విధానం గురించి, పెండింగ్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు





చేపట్టడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రామగుండం అభివృద్ధి కోసం సానుకూలంగా స్పందించరని ఎమ్మెల్యే గారు తెలిపారు, రామగుండం అభివృద్ధి కోసం అండగా ఉంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇలా రామగుండం అభివృద్ధి కోసం భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రామగుండం ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపిన మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన పెబ్బేరు పట్టణ మాజీ మున్సిపల్ చైర్-పర్సన్ గారు...



(జనం రిపోర్టర్ ): పెబ్బేరు గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి మున్సిపల్ చైర్- పర్సన్ గా పూర్తి బాధ్యతలు నిర్వర్తించి ఇటీవల కాలంలోనే చైర్-పర్సన్ బాధ్యతలకు వీడ్కోలు పలికిన ,మాజీ మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ గారిని సన్మానించి




జ్ఞాపిక ను అందజేసిన బిబిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాలతో శ్రీ కెసిఆర్ గారి మరియు శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి దీవెనలతో వచ్చిన ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు గర్వంగా ఉందని ఇట్టి అవకాశం కల్పించిన వారికి జీవితాంతం రుణపడి ఉంటానని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ గారు ఈసందర్భంగా తెలిపారు..

## రేషన్ తరలిస్తున్న ఆటో పట్టివేత.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు మండలం జి బి సి రోడ్డు మామిళ్ళపల్లి అడ్డ రోడ్డు వద్ద శుక్రవారం రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను అందిన సమాచారం మేరకు పొన్నూరు రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రేషన్ బియ్యం ఆటోను స్టేషన్ కి తరలించి డ్రైవర్ పై కేసు నమోదు చేశారు. రేషన్ బియ్యం ఎక్కడవి? ఎవరు తరలిస్తున్నారు అనే కోణంలో విచారిస్తున్నట్లు రూరల్ ఎస్సై కిరణ్ బాబు మీడియాకు తెలిపారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి...

### ఉద్యోగ విరమణ పొందిన అధికారులను సన్మానించి, జ్ఞాపికలు అండ జేత....

### -పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 31. పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులను శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పాల్గొని, పదవీ విరమణ పొందుతున్న ఏడుగురు పోలీసు అధికారుల కుటుంబ సభ్యుల తో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు ఉద్యోగ విరమణ పొందిన ఎస్. సుందర్ రావు, ఏ ఆర్ ఏసీపి,1985 .సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి ఏ ఆర్ కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా 1991 సంవత్సరం హెడ్ కానిస్టేబుల్ గా, 1998 సంవత్సరం అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా, 2005 సంవత్సరం రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా,. 2011 సంవత్సరం రిజర్వ్ ఇన్స్పెక్టర్ గా అదేవిదంగా ఏ ఆర్ ఏసీపీ గా 2019 లో పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా సంఘ విద్రవశక్తులతో పోరాడి యాంటి ఎక్స్ట్రిస్ట్ ఆపరేషన్ నందు విధులను నిర్వర్తించి, ప్రస్తుత పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా కొనసాగడానికి కీలకపాత్రను పోషించి 39 సంవత్సరాల,09 నెలల, 1 దే విధులు విజయవంతంగా పదవి విరమణ పొందడం జరిగింది. పోలీసు విధులలో ఉత్తమ ప్రతిభ కనబరచి 33 క్యాష్ రివార్డులు, 01- కమాండేషన్, 24- ప్రభుత్వ ప్రాయోజిత సంస్థలు, 02- మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, సేవా పతకాలు -02, శౌర్య పతకాలు -02, ప్రశంసా పత్రం-01 సాధించడం జరిగింది. అదేవిదంగా శారదా మహిళ సబ్ ఇన్స్పెక్టర్,1982 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి మహిళ కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా ఎదిగి ఎస్ఐ గా పదోన్నతి పొంది సర్వీసులోని 42 సంవత్సరముల 01 నెల విధులను నిర్వర్తించడం జరిగింది. పోలీసు విధులలో ఉత్తమ ప్రతిభ కనబరచి



సేవా పతకం-01, ఉత్తమ సేవా పతకం -01, క్యాష్ రివార్డులు -04 లు సాధించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ....గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘ విద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి,ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని,వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, ఏసీపీ గోదావరిఖని ఎం. రమేష్, ఏఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు వామన మూర్తి , సంపత్, ఆర్ ఎస్ఐ లు ప్రవీణ్ కుమార్, సరిత, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే సంక్షేమ పథకాలు అందాలని మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల ముందు బిజెపి ధర్నా



అమరచింత (వనపర్తి ప్రతినిధి)(జనం రిపోర్టర్ ):అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో అనర్హులను సంక్షేమ పథకాలకు ఎంపిక చేస్తున్నారని బిజెపి రూరల్ పట్టణ అధ్యక్షురాలు మంగా లావణ్య ఆరోపించారు. ఈ క్రమంలో శుక్రవారం అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో ఆమె బిజెపి బీజేవైఎం నాయకులతో కలిసి ఎంపీడీవో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను అధికార పార్టీలో ఉన్న వారికే కేటాయించడం సరికాదన్నారు. అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో ఇండ్లు ఉన్నవారికి తమకు అనుకూలంగా ఉన్న వారికే సంక్షేమ పథకాలు అందించడం దురదృష్టకరమన్నారు. పట్టణంలోని 10 వార్డుల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అనర్హులని ఎంపిక చేస్తూ అర్హులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇండ్ల నిర్మాణంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వచ్చిన డబ్బుతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరుతో ఇండ్లు నిర్మిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ ప్రకటించిన విధంగా రేషన్ కార్డులు వెంటనే ప్రకటించాలని రేషన్ కార్డు పై ప్రధానమంత్రి బొమ్మ ఉండాలని డిమాండ్ చేశారు. అనంతరం బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మంత్రి సుధీర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మేర్వరాజు, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు క్యామ భాస్కర్, నాయకులు అర్జున్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి, బిజెవైఎం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ ఈసుఫ్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రూరల్, పట్టణ అధ్యక్షులు కురువ హరీష్ ,పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్, పారుపల్లి సురేష్ ,మెరువ అనిల్ కుమార్, నరాల నారాయణ, దుబాయి వెంకటేశ్వర్ రెడ్డి, విజయ్ యాదవ్, మంగ అంజి, వెంకటేష్ తో పాటు పలువురు బిజెపి, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## భార్య హత్య చేసిన కేసు లో భర్తకు జీవిత ఖైదు.... తీర్పు వెల్లడించిన ఖని అదనపు జిల్లా న్యాయ మూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 31. కట్టుకున్న భార్యను హత్య చేసిన కేసులో నిందుతునిపై నేరం రుజువు కావటం తో జూలపల్లి కి చెందిన కోల తిరుపతి కి జీవిత ఖైదు విధిస్తూ, గోదావరిఖని అదనపు జిల్లా న్యాయ మూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు శుక్రవారం తీర్పునిచ్చారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ ముత్తారం మండలం ఖమ్మం పల్లి కి చెందిన కన్నం స్వరూపను 22 సంవత్సరాల క్రితం జూలపల్లి గ్రామానికి చెందిన కోల తిరుపతికి ఇచ్చి వివాహం చేశారు. తర్వాత వీరికి కుమారుడు పవన్ ,కుమార్తె శృతి ఉన్నారు. కొలతిరుపతి కి వివాహమై 23 ఏండ్లు గడిచిన, నిత్యం స్వరూప ను శారీరకంగా వేధిస్తూ కొట్టేవాడు. ఈ క్రమంలో నవంబర్ 6- 2020 లో ఇంట్లో ఎవ్వరు లేని సమయం లో, తిరుపతి తన భార్య స్వరూపను దిండు తో శ్వాస ఆడకుండా చేసి హత్య చేశాడు. దీంతో మృతురాలి సోదరుడు కన్నం రాజేందర్ పిర్యాదు మేరకు, అప్పటి కమాన్ పూర్ ఎస్ ఐ శ్యామ్ పటేల్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టగా అప్పటి గోదావరిఖని 2వ టౌన్ సీఐ కె.లక్ష్మీనారాయణ గోదావరిఖని కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. అనంతరం గోదావరిఖని అదనపు జిల్లా న్యాయ స్థానం లో ఈ కేసు విచారణ జరుగగా ప్రాసిక్యూషన్ తరుపున, కమాన్ పూర్ కోర్ట్ కానిస్టేబుల్ అశోక్, కోర్ట్ లైజన్ ఆఫీసర్ కొత్తకొండ శంకర్ ,టూ టౌన్ ప్రస్తుత సీఐ కె.ప్రసాదరావు ఆధ్వర్యం లో 16 మంది సాక్షులను కోర్ట్ లో ప్రవేశ పెట్టగా కోర్ట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ జ్యోతి రెడ్డి ప్రాసిక్యూషన్ తరుపున తన వాదనలు వినిపించగా, నిందితుని పై నేరం రుజువు కావటం తో న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు నిందితుడైన కోలా తిరుపతి కి జీవిత ఖైదు తో పాటు ?1000 జరిమానా విధించారు. నేరస్థునికి శిక్ష విధించటం లో కృషి చేసిన పోలీస్ లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ , డీసీపీ చేతన , గోదావరిఖని సబ్ డివిజన్ ఏసీపీ మడత రమేష్, అభినందించారు.

## దొంగలేడి కిలాడి లేడి బంగారాన్ని టార్గెట్ చేస్తుంది ఎవరికి దొరకకుండా పారిపోతుంది..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):వికారాబాద్ జిల్లా పరిగి రద్దీ ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేసే కిలాడీ లేడీని పట్టుకున్న పోలీసులు...భువనగిరికి చెందిన అమూల్య అనే మహిళ, హైద్రాబాద్ కు చెందిన మహ్మద్ ఇక్బాల్ ఇద్దరు కలిసి రద్దీ ప్రాంతాల్లో దొంగ తనాలు చేస్తున్నట్లు తమ దర్యాప్తులో గుర్తించిన పోలీసులు...కిలాడి లేడీ అమూల్యను పోలీసులు అరెస్టు చేయగా పరారీలో మరో నిందితుడు మహ్మద్ ఇక్బాల్...అమూల్య వద్ద నుండి దాదాపు 11 తులాల బంగారం, 80 వేల నగదు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం...ఈ నెల మొదటి వారంలో పరిగి బస్టాండ్ లో జరిగిన చైన్ స్నాచ్చింగ్ కేసులో దర్యాప్తు చెయ్యగా బయట పడ్డ కిలాడి లేడీ బాగోతం...గతంలోను వీరిరువురూ కలిసి జిల్లాలో పలుచోట్ల చోరీలు...చోరిలే తమ వృత్తి అని పోలీసుల విచారణలో తెలిపిన మహిళ...మహ్మద్ ఇక్బాల్ ప్రధాన సూత్రధారిగా ఉంటూ చోరీలు ఎలా చెయ్యాలి, ఎక్కడ చెయ్యాలో ట్రైనింగ్ ఇచ్చేవాడని పోలీసులకు మహిళ తెలిపారు.

## రాష్ట్రస్థాయి అర్చరీ లోఒక సిల్వర్, రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించిన ఆర్ఐ సంపత్...



రామగుండం (జనం రిపోర్టర్ ): రామగుండం: జనవరి 31. కరీంనగర్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో కాళేశ్వరం జోన్ తరుపున ప్రాతినిధ్యం వహించి, రామగుండం పోలీస్ కమీషనరేట్ లో ఆర్ఐ ఎం.టి.ఓ గా పనిచేస్తున్న సంపత్ రాష్ట్రస్థాయి అర్చరీ లోని రికార్వ్ విభాగం లో ఒక సిల్వర్, రెండు బ్రాంజ్ మెడల్స్ సాధిండం జరిగింది. అల్ ఇండియా పోలీస్ అర్చరీ టీమ్ కి ఎంపిక కావడం జరిగింది. మెడల్ సాధించిన సంపత్ ని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అభినందించడం జరిగింది.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించి, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ):జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం వికారాబాద్ పట్టణంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ఉపయోగంపై అవగాహన, బైక్ ర్యాలీ స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో సభాపతి మాట్లాడుతూ.... మంచి రోడ్డు సౌకర్యం ఉన్న ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతయాన్నారు. రోడ్లు అభివృద్ధికి ప్రతీకలని, ప్రపంచంలో అమెరికా తరువాత అత్యధికంగా రోడ్ల వ్యవస్థ ఉన్నది భారతదేశంలోనే అన్నారు. మారిన ఆధునిక కాలంలో ప్రజల కొనుగోలు శక్తి పెరగడంతో ఇప్పుడు ప్రతి ఇంట్లో బైక్ , కారులు ఉండడం సహజమని ఆయన అన్నారు. ప్రభుత్వాలు కూడా రోడ్లను బాగా విస్తరిస్తున్నాయని, సింగిల్ రోడ్డు డబుల్ రోడ్డుగా, డబుల్ ను ఫోర్ లైన్ గా, ఎక్స్ ప్రెస్ రోడ్లుగా విస్తరణ



చేస్తున్నప్పటికీ రోడ్డు ప్రమాధాలు జరుగుతున్నాయని దీనికి కారణం వాహనం నడిపే వారి నిర్లక్ష్యంమే ఆయన తెలిపారు. వేగంగా నడపడం ముఖ్యం కాదని అప్రమత్తంగా, నిబంధనలు పాటిస్తూ నడపక పోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. రోడ్లు ఎంత పెద్దగా ఉన్నా డ్రైవింగ్ లో క్రమశిక్షణ లేకపోతే యాక్సిడెంట్ లు, ట్రాఫిక్ జాం లు సంభవిస్తాయని అన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ ఎల్లప్పుడూ ప్రమాదమే, వాహనం నడిపే వారితో పాటుగా రోడ్డు మీద వెళ్ళే ఇతరులకు కూడా ప్రమాదాలు జరుగుతాయని, గత కొన్ని సంవత్సరాలుగా సెల్ ఫోన్ డ్రైవింగ్ తో యాక్సిడెంట్ లు బాగా జరుగుతున్నాయని ముఖ్యంగా యువకులు ఫోన్ మాట్లాడుతూ, వాట్సప్, ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్లు లు చూస్తూ ఏకాగ్రత లేక యాక్సిడెంట్ లకు గురవుతున్నారని అన్నారు. యాక్సిడెంట్ అంటే అది ఒక వ్యక్తికి సంబందించినది కాదు అది ఆ కుటుంబంపై ప్రభావం చూపుతుంది, పూడ్చలేని బాధ, కష్టం అని స్పీకర్ పేర్కొన్నారు. యూరప్, అమెరికా వంటి దేశాలలో ప్రమాధాలు తక్కువగా జరుగుతాయి, కారణం అక్కడ డ్రైవింగ్ చేసేవారు నిబందనలను ఖచ్చితంగా పాటిస్తారని , మన దేశంలో కూడా రోడ్డు నియమాలు, ట్రాఫిక్ రూల్స్ ఉన్నాయి. అయితే మనవాళ్ళు సరిగ్గా పాటించడం లేదని ,టూ వీలర్ నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్ దరించాలని స్పీకర్ సూచించారు. సర్వే ప్రకారం బైక్ ప్రమాదాల మరణాలలో 70 శాతం తలకు దెబ్బ తగలడంతోనే మరణిస్తున్నారని, హెల్మెట్ వాడితే ఈ మరణాలను తగ్గించవచ్చని అదేవిదంగా కారు నడిపే వ్యక్తే కాదు కారులో ప్రయాణిస్తున్న అందరు సీట్ బెల్ట్ లు దరించాలన్నారు. సీట్ బెల్ట్ దరిస్తే కారు యాక్సిడెంట్ కు గురైనా, బోల్తా పడినా వెంటనే ఎయిర్ బెలూన్ లు తెరుచుకుని అందులోని వారిని రక్షిస్తాయాన్నారు. విద్యార్థులకు చిన్నప్పటి నుండే రోడ్డు భద్రతపై అవగాహన కల్గించాలని , ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మనందరి భాద్యత అని అప్పుడే ప్రమాధాలు జరగకుండా నివారించవచ్చని ఆయన తెలిపారు. సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి లు అవగాహన సమావేశ అనంతరం స్వయంగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు రవాణా అధికారి వెంకట్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జాఫర్, ఆర్డీవో వాసు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ అనేది ఒక పేరు కాదు అది ఒక కెరటం, సమాజంలో జరుగుతున్న అన్యాయంపై పాట రూపంలో తిరగబడిన బల్లెం అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ):వికారాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి, భాషా సాంస్కృతిక శాఖ సారథ్యంలో నిర్వహించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ 77 వ జయంతి కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి లు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూగద్దర్ తో రాజకీయ నాయకులకు సిద్దాంతాల మీద విభేదాలు ఉండవచ్చు, కానీ బడుగు, బలహీన వర్గాలకు న్యాయం కోసం గద్దర్ పోరాడిన బాట మాత్రం అందరికి ఆదర్శం అన్నారు.దొరతనాన్ని ఎదిరించి గజ్జె కట్టి పాట పాడినా, తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా ఊరూరా తిరుగుతూ ప్రజలను చైతన్యవంతం చేసినా అది సమాజాన్ని మేల్కొలిపే ఉద్యమమే అన్నారు.ఈ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గద్దర్ ను స్మరిస్తూ పాడిన పాటలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రజా ప్రభుత్వం




వచ్చాక గద్దర్ ను కళాకారుడిగా, తెలంగాణ ఆస్తిగా గుర్తించిందని తెలిపారు. సినిమా కళాకారులకు గద్దర్ అవార్డులను ప్రధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. గద్దర్ కుమార్తెను వెన్నెలను తెలంగాణ సాంస్కృతిక సారథిగా నియమించడం జరిగిందని తెలిపారు. పాట ఉన్నంత వరకు గద్దర్ మనందరి మనసులలో ఉంటారని సభాపతి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, డిపిఆర్ఓ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరు పట్టణంలో 40 సంవత్సరాల నిరంతర సేవలకు ఘన సన్మానం గతంలో గ్రామపంచాయతీ ఎప్పుడు జిహెచ్ఎంసి కార్మికులుగా శ్రమించి రిటైర్ అయిన రాములు సత్తయ్య గార్లను సన్మానించిన పటాన్చెరువు మాజీ సర్పంచ్, ఎం.డి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ దేవేందర్ రాజు, పాల్గొన్న పృథ్వీరాజ్



పటాన్చెరు(జనం రిపోర్టర్ ):పటాన్చెరు పట్టణానికి గత 40 సంవత్సరాలుగా అంకితభావంతో సేవలు అందించిన ట్రాక్టర్ డ్రైవర్ సత్తయ్య మరియు నీటిపారుదల శాఖలో అప్రతిమ సేవలు అందించిన రాములు గార్లను, వారి రిటైర్మెంట్ సందర్భంగా ఘనంగా సన్మానించారు. పటాన్చెరు పట్టణానికి దేవేందర్ రాజు గారు చివరి సర్పంచిగా ఉన్న సమయంలో అంకితభావంతో పనిచేసి రిటైర్ అయిన సందర్భంగా .ఎం డి ఆర్ .ఫౌండేషన్ కార్యాలయంలో వీరికి శాలువాతో సత్కారం చేసి, వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా, వీరు కుటుంబంతో ఆనందంగా, ఆరోగ్యంగా రిటైర్మెంట్ జీవితం గడపాలని ఆయన అభిలషించారు. పటాన్చెరు పట్టణ అభివృద్ధిలో వీరి సేవలు మరువలేనివిగా నిలిచయాన్నారు. సత్తయ్య గారు ట్రాక్టర్ డ్రైవర్గా గ్రామపంచాయతీ, అనంతరం జిహెచ్ఎంసి పరిధిలో నిరంతరం శ్రమించి, పట్టణ శుభ్రత, మౌలిక వసతుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. రాములు , నీటిపారుదల శాఖలో పనిచేసే సమయంలో పట్టణ ప్రజలకు నిరంతర నీరు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించారు. పట్టణంలో ఎక్కడైనా నీటి సమస్య తలెత్తినా, త్వరితగత పరిష్కారం చేసేవారన్నారు. ప్రజా సేవకు ఎనలేని కృషి చేసి, ఒక తల్లి తన పిల్లల్ని ఎంత ప్రేమగా చూసుకుంటుందో, అలాగే అప్పటి గ్రామపంచాయతీ మరియు జిహెచ్ఎంసి ఉద్యోగులు పట్టణాన్ని ప్రేమగా చూసుకుంటున్నారని కొనియాడారు. వీరి సేవలను గుర్తిస్తూ, సేవా ధృక్పథం కలిగిన ఉద్యోగులు ఎల్లప్పుడూ గుర్తించబడతారని పేర్కొన్నారు. రిటైర్మెంట్ అనంతర జీవితం ప్రశాంతంగా సాగాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రూ.2 వేలతో రూ.40 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా..!! నవాబుపేట్ ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్... నీలిమ..!!






వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):భారతీయ స్టేట్‌బ్యాంకు వ్యక్తిగత ప్రమాద బీమా పథకాన్ని (పీఏఐ) మరింత విస్తరించింది. ఏడాదికి రూ.2000 ప్రీమియంతో రూ.40 లక్షల ప్రమాద బీమా కల్పిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. నవాబుపేట్ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ నీలిమ మాట్లాడుతూఈ పథకాన్ని పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రయత్నం చేస్తుంది.ప్రీమియం రూ.100కు రూ.2 లక్షలు మొదలుకుని గరిష్టంగా రూ.2 వేలకు రూ.40 లక్షల బీమా పొందవచ్చని వివరించారు. రోడ్డు ప్రమాదాలు, కరెంట్‌షాక్, వరదలు, భూకంపం, పాము, తేలు కాటు మరణాలకు బీమా వర్తిస్తుందని చెప్పారు. 18 నుంచి 70 ఏళ్ల వయసున్న వారెవరైనా బీమా చేయించుకోవచ్చని ఎస్బిఐ మేనేజర్ నీలిమ శుక్రవారంవెల్లడించారు.

## వికారాబాద్ మున్సిపల్ లోని ఎన్నెపల్లిలో నూతనంగా గంగా మినరల్ వాటరప్లాంట్ ను ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి..!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):వికారాబాద్ పట్టణ ప్రాంతంలోని ఎన్నెపల్లి లో గంగ వాటర్ ప్లాంట్ ను శుక్రవారం ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూవాటర్ ప్లాంట్ యజమాని . విజయ్ కుమార్ ను ప్రశంసిస్తూ స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించాలని యువత స్వయం ఉపాధితో వ్యాపార రంగంలో అభివృద్ధిలి సాధించాలని అదేవిదంగా కష్టపడేతత్వం అలవాటు చేసుకోవాలని ఈ సందర్బంగా తెలియజేశారు...

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు చాపల.శ్రీనివాస్ ముదిరాజ్ , ఎండి రహీమ్చింతల శేఖర్ ,మరియు కాంగ్రెస్ పార్టీ యువనాయకులు పాల్గొన్నారు

## నగర పాలక సంస్థ కొత్త డిప్యూటీ కమీషనర్ గా నాయిని వెంకట స్వామి...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 31. రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ గా, నాయిని వెంకట స్వామి భాధ్యతలు స్వీకరించారు.డోర్నకల్ మునిసిపల్ కమీషనర్ గా పని చేస్తున్న ఆయనను రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ గా బదిలీ చేస్తూ, ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# బీసీలకు రుణాలు కోసం

## 896 కోట్ల విడుదల అభినందనీయం:- కందుల వేణు వర్ధన్ .



పొన్నూరు (జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీలకు రుణాలు కోసం 896 కోట్ల నిధులు విడుదల అభినందనీయం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు. శుక్రవారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం వివిధ పథకాలకు 896 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం ఎంతో అభినందించదగ్గ విషయం గత ఐదు సంవత్సరాలు వైసీపీ ప్రభుత్వం బీసీలకు మొండి చెయ్యి చూపించింది బీసీలు ఎదురుచూస్తున్న ప్రస్తుతం మారిన ప్రపంచీకరణ లో చేతి వృత్తులు చేసేవారు పోటీ ప్రపంచంలో ఈ నిధులు బీసీల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజల అందరిలో హృదయాల్లో నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికీ నిలిచిపోతారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత, కూటమి ప్రభుత్వం అందరికీ మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు అని కందుల వేణు వర్ధన్ తెలిపారు.

## ఆన్లైన్ రమ్మీ ఆడి ప్రాణాలు తీసుకున్న యువకుడు



శంకరపట్నం(జనం రిపోర్టర్ ):శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన బూస కార్తీక్ (25) ఆన్లైన్ రమ్మీ ఆట ఆడి ప్రాణాలు తీసుకున్న యువకుడు ప్రాణాలు తీసుకున్నాడని ఎస్సై రవి తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన భూస కార్తీకు ఆన్లైన్ రమ్మీ ఆడి డబ్బులు పోగొట్టుకున్నాడు. దీంతో మనస్థాపానికి గురైన కార్తీక్ ఈనెల 28 న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు . గమనించిన స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో, జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు.అక్కడ మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు. హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని తండ్రి శంకర్ శుక్రవారం కేశపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆన్లైన్ రమ్మీతో డబ్బులు పోగొట్టుకొని కార్తీక్ ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం-2005 క్యాలెండర్ ఆవిష్కరించిన వరంగల్, హన్మకొండ బార్ అసోసియేషన్ సభ్యులు



వరంగల్ (జనం రిపోర్టర్ ):హన్మకొండ జిల్లాలోని కోర్ట్ ప్రాంగణంలో శుక్రవారం వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అడ్వకేట్ టి.జీవన్ గౌడ్, హన్మకొండ జిల్లా బార్ అసోసియేషన్ సెక్రటరీ అడ్వకేట్ లాడే రమేష్ సమాచార హక్కు రక్షణ చట్టం-2005 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చిలువేరు కర్ణాకర్, రాష్ట్ర ఆర్గనైజర్ చెట్టబొయిన విద్యాసాగర్ అడ్వకేట్ మరియు న్యాయవాదులు హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్ గౌడ్ మాట్లాడుతూ: ప్రతి ఒక్కరూ సహ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడికి వజ్రాయుధమని తెలిపారు. అలాగే హన్మకొండ జిల్లా బార్ అసోసియేషన్ సెక్రటరీ అడ్వకేట్ లాడే రమేష్ మాట్లాడుతూ: సమాచార హక్కు చట్టం-2005 ప్రభుత్వానికి మరియు ప్రజలకు వారధిగా నిలిచి ప్రజలకు కావాల్సిన సమాచారాన్ని అందిస్తుందని, సొసైటీ ఎంతోమంది పౌరులకు సహ చట్టాలపై అవగాహన కల్పిస్తూ అవినీతి నిర్మూలనలో నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెపు ప్రణీత్, వరంగల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ మేడిపేల్లి సుధాకర్, హన్మకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, నర్సంపేట అధ్యక్షులు విజేందర్, వైస్ ప్రెసిడెంట్ సురేష్, పరకాల డివిజన్ అధ్యక్షులు అనిల్, ఆత్మకూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మించకపోవడంతో జనావాసాల్లోకి మురుగునీరు.

### దుర్వాసన వల్ల మేము రోగాల బారిన పడుతున్నాం : ఎస్సీ కాలనీవాసులు.



మెట్ పల్లి, (జనం రిపోర్టర్ ):జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామంలోని 8వ వార్డు( ఎస్సీ కాలనీ )లో డ్రైనేజీ నిర్మించకపోవడంతో మురికి నీరంతా జనావాసాల్లోకి చేరుకొని కంపు కొడుతున్నాయని అలాగే ఇండ్ల లోకి చేరుకోవడం వల్ల ఇంటి పునాదులు కూలిపోయే ప్రమాదం ఉందని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నమన్నారు. దుర్వాసన వల్ల మేము రోగాల బారిన పడుతున్నామని పలుమార్లు గ్రామ కార్యదర్శికి అలాగే మండల పరిషత్ అధికారి(ఎంపిడిఓ) దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు ఏ అధికారి స్పందించకపోవడం పట్ల తీవ్ర నిరాశకు లోనవుతున్నామని అన్నారు. దయచేసి ఇప్పటికైనా అధికారులు స్పందించి మురికి నీరు నిలువ ఉండకుండా డ్రైనేజీని నిర్మించేలా కృషి చేసి, రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## పెబ్బేరు పట్టణ శ్రీ చౌడేశ్వరి అమ్మవారిదేవి జాతర





పెబ్బేరు మండలం:వనపర్తి జిల్లా (జనం రిపోర్టర్ ): పెబ్బేరు పట్టణ శ్రీ చౌడేశ్వరి అమ్మవారిదేవి జాతర ఉత్సవాలు సందర్భంగాభక్తిశ్రద్ధలతోఅమ్మవారి పల్లకి సేవ మరియు తొగటవీర క్షత్రియుల జ్యోతుల మహిళల కోలాటాలు మరియు అమ్మవారి బోనాలతో మహిళల ఊరేగింపుగా పెబ్బేరు లో అంగరంగ వైభవంగా ఉత్సవాలుజరుపుకున్నారు

# బాపట్ల జిల్లా పోలీస్ వార్షిక స్పోర్ట్స్ గేమ్స్ మీట్

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా పోలీస్ వార్షిక స్పోర్ట్స్ మరియు గేమ్స్ మీట్ ను ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

### క్రీడా స్ఫూర్తి కనబరుస్తూ మెరుగైన ప్రదర్శన చెయ్యాలి

### పని ఒత్తిడిని జయించడానికి మానసిక ప్రశాంతతకు క్రీడలు దోహద పడతాయి అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్










- బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ):బాపట్ల జిల్లా పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ శుక్రవారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జెండా ఎగురవేసి ప్రారంభించారు. బాపట్ల, చీరాల, రేపల్లె సబ్ డివిజన్స్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు అధికారులు సిబ్బంది మార్చ్ పాస్ట్ నిర్వహించి అడిషనల్ ఎస్పీకి గౌరవవందనం సమర్పించారు. అనంతరం క్రీడాకారులతో స్పోర్ట్స్ మీట్ ప్రతిజ్ఞ చేయించి శాంతికి చిహ్నమైన తెలుపు కపోతములు ఎగురవేశారు, క్రీడా పోటీలు ప్రారంభానికి సూచికగా బెలూన్ లను ఎగురవేశారు. అడిషనల్ ఎస్పీ జెండా ఊపి పురుషుల 100 మీటరల్ల పరుగు పందేన్ని ప్రారంభించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వార్షిక పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రారంభించామన్నారు. ఈ రోజు నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు 3 రోజుల పాటు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాపట్ల, చీరాల, రేపల్లె సబ్ డివిజన్ ల పరిధిలో ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బందిలలో పోటీలలో పాల్గొన్నారన్నారు. వారిని 5 బృందాలుగా విభజించి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం పోలీస్ శాఖలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ విధులు ఎంతో ఒత్తిడితో కూడుకుని ఉంటాయని ఆ ఒత్తిడిని అధికమించడానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, ఫలితమేదైనా స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ క్రీడాపోటీలలో పాల్గొనాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయిలో జరిగే స్పోర్ట్స్ మీట్ కు పంపడం జరుగుతుందన్నారు.

### పోలీసు అధికారులకు సిబ్బందికి నిర్వహించబడే పోటీలు:

పురుషుల కోసం నిర్వహించు ఆటలు మరియు అథ్లెటిక్స్: (1) వాలీ బాల్ (2) కబడ్డీ (3) టగ్ ఆఫ్ వార్ (4) క్రికెట్ 5) షటిల్ బ్యాడ్మింటన్, (6) లాన్ టెన్నిస్, (7) 100 మీటర్ల పరుగు, (8) 200 మీటర్ల పరుగు, (9) 400 మీటర్ల పరుగు, (10) 800 మీటర్ల పరుగు, (11)1500 మీటర్ల పరుగు, (12) 4 100 రిలే పరుగు (13) లాంగ్ జంప్, (14) హై జంప్, (15) షాట్ పుట్ (16) జావెలిన్ త్రో, (17) డిస్కస్ త్రో మహిళల కోసం నిర్వహించు ఆటలు మరియు అథ్లెటిక్స్: 100 మీటర్ల పరుగు, (2) 200 మీటర్ల పరుగు, (3) 400 మీటర్ల పరుగు, (4) 800 మీటర్ల పరుగు, (5) 4 100 రిలే పరుగు, (6) షాట్ పుట్, (7) డిస్కస్ త్రో, (8) జావెలిన్ త్రో, (9) లాంగ్ జంప్, 10) షటిల్ 11) బ్యాడ్మింటన్. ఈ కార్యక్రమంలో చీరాల, బాపట్ల, సీసీఎస్ డిఎస్పీ లు మోయిన్, రామాంజనేయులు, శ్రీనివాసరావు, జగదీష్ నాయక్, ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయసారది ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్ భద్రత లో నిర్లక్ష్యం గా వ్యవహరించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం, ప్రజా భద్రత లో రాజీ పడం.....

### -పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్.....




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 31. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో... రోడ్ భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా, పెద్దపల్లి పట్టణ కేంద్రం లో హెల్మెట్ అవగాహన హెల్మెట్ ర్యాలీ, అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం కు రామగుండం పోలీస్ కమీషనర్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. మొదటగా పెద్దపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ అవరణ నుండి ఏర్పాటు చేసిన హెల్మెట్ అవగాహన ర్యాలీ ని, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సబ్ జడ్జి స్వప్నరాణి జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించినారు. అట్టి ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి జెండా, మసీద్, అమర్ నగర్, అయ్యప్ప జంక్షన్ ల మీదుగా నందన గార్డెన్స్ వరకు కొనసాగించినారు. అనంతరం నందన గార్డెన్స్ లో ఆటో, లారీ, వ్యాన్, కార్ డ్రైవర్ లకు,విద్యార్థిని విద్యార్థులకు రోడ్ భద్రత పై అవగాహన సదస్సు లో భాగంగా మొదట డ్రైవర్ లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినారు. వారికి అవసరమైన కళ్ల జోళ్ళ ను ఉచితంగా ఇండియన్ మిలిటరీ అకాడమీ పెద్దపల్లి వారి సహకారం తో అందజేస్తామని తెలిపినారు. ట్రాఫిక్ పోలీసులు మరియు రవాణా శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్ భద్రత కు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించి ప్రతి పాఠశాల,



కళశాలలలో ఏర్పాటు చేసి ఇంకా అవగాహన పెరిగేవిధంగా చేయాలని సూచించారు. ట్రాఫిక్ అవగాహనా సదస్సు ను జ్యోతి ప్రజ్వలనా చేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ... ఏ యుద్ధం లో జరగనంత ప్రాణ నష్టం మన నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదాలలో జరుగుతుంది అని అన్నారు. పెద్దపల్లి ఏసీపీ మాట్లాడుతూ... ఇకనుండి సబ్ డివిజన్ లో రోడ్డు భద్రత విషయం లో కఠినంగా వ్యవహరించి రోడ్ ప్రమాదాలు జరగకుండా చూస్తామని, ఎటువంటి పైరవి లకు తావివ్వమని తెలియజేశారు. అడ్మిన్ డీసీపీ మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదాలలో జరిగే నష్టం ఎక్కువైనందున రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను వారం నుండి నెల రోజుల వరకు పెంచినారని, అందరూ అవగాహన పెంచుకుని నియమాలు పాటించాలని తెలియజేశారు. డీసీపీ మాట్లాడుతూ.... ట్రాఫిక్ రూల్స్ పోలీస్ కోసం కాదు, పోలీస్ కనిపిస్తేనే నియమాలు పాటిస్తాం అనే నిర్లక్ష వైఖరీ మానుకుని యువత ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు సేఫ్టీ పాటిస్తూ, సక్రమ మార్గం లో వెళ్లినట్లయితే జీవితం లో ముందుకు వెళ్తామని తెలియజేశారు. జిల్లా లీగల్ సర్వీస్ సెక్రటరీ మాట్లాడుతూ.... ప్రజలందరు చట్టం గురించి తెలుసుకుని చట్టప్రకారం నడుచుకోవాలని, కొత్త చట్టాల ప్రకారం జరిమానాలు, శిక్షలు పెరిగినాయని నిర్లక్ష్యం గా వ్యవరిస్తే చట్టం నుండి ఎవరు తప్పించుకోలేరని, వాటి అమలులో ఎక్కడ వెనుకాడబోమని, మద్యం సేవించి వాహనాలు నడిపితే తీవ్రమైన నేరం గా పరిగణించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. సీపీ మాట్లాడుతూ.... హెల్మెట్ ర్యాలీ నిర్వహించె సమయంలో చాలా మంది వాహనదారులు, కుటుంబ సభ్యులతో పరిమితి కి మించి వెళుతు 90% మంది హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం గమనించడం జరిగింది అని అన్నారు. రోడ్డు భద్రత భద్రత లో వాహనదారుల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వారితో పాటు ఇతరులకు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువ ఉందని అటువంటి వారి పట్ల ఉదాసీనంగా వ్యవహరించ వద్దని, కఠిన వైఖరి తో ఉండాలని, చట్టాన్ని గౌరవించి నియమాలు పాటించినవారికే సహకారం అందించాలని తెలియజేశారు. ఇట్టి నిర్లక్ష్యపు వైఖరిలా వల్ల ప్రమాదాలు జరిగి దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికీ జరిమానాలు విదిస్తున్న ప్రజలు జరిమానాలు కడుతున్నారు, కాని వారిలో మార్పు రావడం లేదు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి పట్టుబడిన వారిని గౌరవ కోర్టు లో ప్రవేశపెట్టడం తో వారికీ జైలు శిక్ష, జరిమానా, సోషల్ సర్వీస్ చేపించడం జరుగుతుంది అయినా కూడా వారు మరల పట్టుపడడం జరుగుతుంది. ఇండియా లో 90% మంది వాహనాలు వాడుతున్న వారిలో చాలా వరకు హెల్మెట్ వాడడం లేదు ప్రమాదం జరిగి చనిపోయిన సందర్భం లో,హెల్మెట్ వాడకుండా తలకు బలమైన గాయం తగిలి చనిపోయిన వారి సంఖ్య ఎక్కువగా ఉండి అన్నారు. వాహనాల తనిఖీ, అవగాహనా సదస్సు లలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత పాటించకూడా, ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించాలి అని అధికారులకు సూచించారు.ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు.ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలుగాలని, రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని సూచించారు. ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకునే సమయంలో, దింపే సమయంలో రోడ్డు పక్కన ఆపాలని, ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపకుండా ఆటో స్టాండ్ లలో మాత్రమే నిలపాలని కోరారు.




వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ పై శ్రద్ధ వహించాలని, అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని హెచ్చరించారు. అనంతరం ఇప్పటివరకు ఎటువంటి ప్రమాదాలు లేకుండా వాహనాలు నడిపిన డ్రైవర్లను ఘనంగా సన్మానించినారు. కేశోరం సిమెంట్ ఫ్యాక్టరీ వారి సహాయంతో మున్సిపల్ కార్మికులకు, పాత్రికేయులకు హెల్మెట్ లను ఉచితంగా అందజేసినారు.ఇట్టి కార్యక్రమం లో డీసీపీ పెద్దపల్లి చేతన ఐపిఎస్., జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సబ్ జడ్జి స్వప్నరాణి , అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రాజు,పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, రామగుండం ట్రాఫిక్ ఏసీపీ జానీ నర్సింహులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సీఐ ప్రవీణ్ కుమార్, జిల్లా రవాణా అధికారి రంగా రావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్. మధు, సిబ్బంది, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు బొంకూరి నర్సయ్య, తహేర్, అజ్గర్, రెడ్డి, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



శంకరపట్నం (జనం రిపోర్టర్ ): జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టి యు డబ్ల్యూ జె) మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి డిమాండ్ చేశారు. శంకరపట్నం లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి ఎన్నికల ముందు వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పూర్తి అయినప్పటికీ సమస్యను పరిష్కరించలేదని ఆయన అన్నారు. హుజరాబాద్ జగిత్యాల తదితర ప్రాంతాల నుంచి జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఆందోళన చేపట్టినారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని ఆయన అన్నారు. ఇళ్ల స్థలాలు లేక బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలయాపన చేసిందని ఆయన ఆరోపించారు. జర్నలిస్టులు 50 శాతం రాయితీ చొప్పున రైల్వే పాసులు అమలు అయదని ఆయన చెప్పారు కరోనాకు ముందు ఈ రాయితీ కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసిందని ఆయన విమర్శించారు రాయితీని 50% నుంచి 100 శాతానికి పెంచి కుటుంబ సభ్యులకు రైల్వే పాసులు వర్తింప చేయాలని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ రైల్వే పాసు విధానాన్ని ప్రవేశపెట్టాలని ఆయన కోరారు.బస్సు పాసులు 75% రాయితీతో ప్రస్తుతం రాష్ట్రంలో బస్సు పాసులు అమల్లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. టోల్గేట్ ఫీజు కూడా జర్నలిస్టులపైనే రుద్దుతున్నారని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. దీనితో 40% వరకు మన మీదే భారం పడుతుందని ఆయన తెలిపారు. పూర్తిస్థాయిలో రాయితీని వర్తింపచేయాలని కుటుంబ సభ్యులకు కూడా వర్తింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశవైపు ఆలోచించాలని వెంకటస్వామి కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఆందోళన చేస్తామని అన్నారు.

## శ్రీ రామలిగేశ్వర దేవస్థానం నిర్మాణం కోసం



(జనం రిపోర్టర్ )శ్రీ రామలిగేశ్వర దేవస్థానం నిర్మాణం కోసం పెబ్బేరు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ట్రేడర్స్ పెబ్బేరు. (ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి బాలవర్ధన్ ) గారు 5116/- రూపాయలు విరాళం అందజేయడం జరిగినది.వారికి వారి కుటుంబానికి శ్రీ రామలింగేశ్వర స్వామి ,స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని శ్రీరామలింగేశ్వర దేవస్థాన కమిటీ కోరుకుంటున్నాం

## భక్తి శ్రద్ధలతో వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం
## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, (జనం రిపోర్టర్ ) ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా కూటమి ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయం అని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆర్య వైశ్యులు హోమాలు, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున వాసవీ మాత చిత్రపటాన్ని, కలశాన్ని ఊరేగింపుగా స్థానిక మురళి మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం కన్యకా పరమేశ్వరి ఆలయంలో హోమాలు, పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీ మేరకు శ్రీ వాసవి మాత ఆత్మారణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించడం నిజంగా అభినందనీయమని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేరు మీద ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రొద్దుటూరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి







వైయస్సార్ జిల్లా (జనం రిపోర్టర్ )ప్రొద్దుటూరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినమును అధికారికంగా ప్రకటించినందుకు ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభ కార్యనిర్వాక వర్గం ముఖ్యమంత్రి చంద్రబాబుకి మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు ఆర్యవైశ్య సభ ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్రబాబు మాట్లాడుతూ ఇది ప్రతి ఒక్క ఆర్యవైశ్యులు గర్వించదగ్గ విషయం అన్నారు, ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా సాయంకాలం కన్యకా పరమేశ్వరి దేవికి ఘనంగా పుష్పాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షులు రామ్మోహన్ రావు , ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్రబాబు, కార్యదర్శి మురికి నగేష్, సహాయ కార్యదర్శి మురికి సుబ్రమణ్యం, కోశాధికారి మిట్టా శంకర్ బాబు, ఆర్యవైశ్య పట్టణాలయ కార్యదర్శి మేడ మధుసూదన్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ ఆదేశాల మేరకు, వైష్ణవి ఫ్యామిలీ రెస్టారెంట్ లో తనిఖీలు...





రామగుండం:( జనం రిపోర్టర్ ) రామగుండం :జనవరి 31. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్, ఎఫ్ ఎ సి జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు, ప్రజారోగ్య విభాగం అధికారులు శుక్రవారం ఐ బి కాలనీ లోని వైష్ణవి ఫ్యామిలీ రెస్టారెంట్ లో తనిఖీలు నిర్వహించి, నాణ్యతా ప్రమాణాలు పాటించని అపరిశుభ్ర ఆహార పదార్థాలు గుర్తించి పది వేల రూపాయల జరిమానా విధించారు. ఈ తనిఖీలలో రామగుండం నగర పాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సిబ్బంది శ్రీకాంత్ , శ్రావణ్ , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన "విజ్ఞాన్ బాల మహోత్సవ్ం 2కే25"







పొన్నూరు(జనం రిపోర్టర్ ):విద్యార్థులు ఎల్లప్పుడు ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉండాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో చిన్నారుల కోసం మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బాల మహోత్సవ్ కార్యక్రమాన్ని శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన విద్యార్థులు ముందుగా "విజ్ఞాన్ బాల మహోత్సవ్%-%2కే25"లో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ చిన్నారులు మొబైల్ ఫోన్‌ను సాధ్యమైనంత తక్కువగా వినియోగించాలన్నారు. అదే విధంగా జంక్ ఫుడ్ తినకుండా సంప్రదాయ వంటలను మాత్రమే తీసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రతి రోజు గ్రౌండ్‌లో ఆటలు ఆడుకోవాలన్నారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ చదువులో బాగా ఫోకస్ చేయాలన్నారు. విద్యార్థులు ఫిజికల్‌గా ఫిట్‌గా ఉన్నట్లైతే మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ఉంటారని తెలిపారు. ఇలాంటి బాల మహోత్సవాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఒకరితో మరొకరు ఎలా మెలగాలి? బృంద సమూహంగా ఎలా పనిచేయాలనే విషయాలు తెలుస్తాయన్నారు. ఎవరైతే ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారో వారే అందరికంటే ముందుగా జీవితంలో స్థిరపడుతారని పేర్కొన్నారు. లిలికృషి చేసిన వారే ఉన్నత స్థానాలకు : వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్.జీవితంలో కష్టపడి పనిచేయడంతో పాటు బాగా కృషి చేసిన వారే ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అన్నారు. మీ కలల సాకారానికి అంకితభావంతో కృషి చేస్తే ఉన్నతంగా ఎదిగే శక్తి సామర్థ్యాలు మీలో ఉన్నాయని అన్నారు. క్రీడలు శారీరక ఉల్లాసానికే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడుతాయని అన్నారు. శారీరక, మానసిక ధృఢత్వంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మకత అంశాలపై ప్రావీణ్యం సాధించినప్పుడే సంపూర్ణ విద్యార్థులు అవుతారని పేర్కొన్నారు.50కు పైగా ఈవెంట్ల నిర్వహణ.విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా నిర్వహిస్తున్న బాల మహోత్సవ్‌లో జూనియర్స్ ( 5 నుంచి 7 వ తరగతి), సీనియర్స్ (8 నుంచి 10వ తరగతి ) విద్యార్థులకు మొత్తం 50కు పైగా ఈవెంట్లను నిర్వహించారు. ముందుగా స్పోర్ట్స్ ఫీట్‌లో బాలురకు వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, 100 మీటర్లు, 800 మీటర్లు, 4" 100 మీటర్ల రిలే నిర్వహిస్తామన్నారు. చిన్నారి బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖో%-%ఖో, 100 మీటర్లు, 800 మీటర్లు, 4" 100 మీటర్ల రిలే పోటీలు నిర్వహించారు. వీటితో పాటు మ్యూజిక్ ( క్లాసికల్ సింగింగ్ సోలో, సింగింగ్ ఐడల్%-%లిటిల్ చాంప్, గ్రూప్ సింగింగ్, ఇన్స్ట్రుమెంట్ సోలో), డాన్స్ ( క్లాసికల్, వెస్ట్రన్, ఫోక్ (గ్రూప్), లిటరరీ ( ఎస్సే రైటింగ్, లెటర్ రైటింగ్, జనరల్ క్విజ్, ఎలక్యూషన్), ఫైన్ ఆర్ట్స్ ( స్పాట్ పేయింటింగ్, క్లే మోడల్లింగ్) పోటీలు నిర్వహించారు. పోటాపోటీగా క్రీడలు..రాష్ట్ర స్థాయి విజ్ఞాన్ బాల మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీల్లో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నారు. అథ్లెటిక్స్‌లో భాగంగా 100 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందేలాను నిర్వహించారు. వీటితో పాటు వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, చెస్ పోటీలను నిర్వహించారు. విజ్ఞాన్ బాల మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీలన్నీ కూడా సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. నేడు ఫైనల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్టంపైన అవగాహన సదస్సు..
## జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ






జూలపల్లి, (జనం రిపోర్టర్ ):జూలపల్లి మండలం లోని ప్రాథమక ఆరోగ్య కేంద్రం నందు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ.. ఆడపిల్లల సంరక్షణ,లింగ నిర్ధారణ,అస్పృశ్యత,బాలల హక్కులు మరియు చట్టాలు, మహిళల హక్కులు,అలాగే బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశం వివరిస్తు,అంగన్వాడీ సేవలను,బాల్య వివాహాలను అరికట్టాలని,ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని, చైల్డ్ హెల్ప్ లైన్,సఖి సేవలు, సీనియర్ సిటిజన్స్ ,.పని ప్రదేశాల్లో మహిళల పైన జరుగుతున్న దాడులకు సంబంధించిన చట్టం,ఋతు క్రమం,సైబర్ నేరాలపై,మాదక ద్రవ్యాలు,అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీ సంపత్ రెడ్డి, సిహెచ్ఓ కలీముద్దీన్,హెల్త్ సూపర్వైజర్ వసంత, ఏ.ఎన్. ఎం లు శారద,సరిత,రమాదేవి,కవిత,ఆశ వర్కర్లు,ఆసుపత్రి సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జూలపల్లి లో రోడ్డు కు ఇరువైపులా అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు -అమర గాని ప్రదీప్




తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీ అధికారి గారి కార్యాలయము, పెద్దపల్లి.
తేది.24-01-2025.
లేఖ.నం.A4/125/2025-పం.

జూలపల్లి, (జనం రిపోర్టర్ ): జూలపల్లి మండల కేంద్రంలో ,ప్రధాన రోడ్డును ఆక్రమించి అనుమతి లేకుండా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై జిల్లా పంచాయతీ అధికారి విచారణకు ఆదేశించి, తదుపరి చర్యలు తీసుకుంటామని, జూలపల్లి మండల కేంద్రంలో పాలకవర్గం గడువు ముగిసినందున ప్రభుత్వ స్థలాలను, పబ్లిక్ రోడ్డు వెంట నిర్మాణాలు ఆక్రమణలకు గురికాకుండా కాపాడవలసిన స్థానిక జూలపల్లి పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యం కారణంగా జూలపల్లి మండల కేంద్రంలో అంతర్గత రోడ్లు,ప్రధాన రోడ్లు ఆక్రమిస్తూ ఎవరి ఇష్టారీతిన వారు ఇష్టానుసారంగా అక్రమంగా నిర్మాణాలు కొనసాగుతున్న కూడా పంచాయితీ కార్యదర్శి చూస్తూ ఊరుకుంటున్నారు కానీ స్పందించడం లేదని,అక్రమ నిర్మాణాల కారణంగా భవిష్యత్తులో అభివృద్ధి కుంటుపడుతుందని, గ్రామ స్వరూపం దెబ్బతింటుదని గతంలో సర్పంచ్ చాలకాలం పనిచేసిన గుడిపాటి సీతారామ్ రెడ్డి దూరదృష్టితో విశాలమైన రోడ్లు నిర్మిస్తే ప్రస్తుత అధికారుల అలసత్వం కారణంగా అంతర్గత రోడ్లు ప్రధాన రోడ్లు ఆక్రమణలకు గురవుతున్నాయని అసలు అనుమతి లేకుండా నిర్మాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నా కూడా పంచాయతి కార్యదర్శి ఏం చేస్తున్నారని, పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో అని అనుమానాలు కలుగుతున్నాయి.. అక్రమ నిర్మాణాలు ఇలాగే కొనసాగితే వీటిని అరికట్టడంలో పంచాయతీ కార్యదర్శి ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతానని అమర గాని ప్రదీప్ తెలిపారు.

## రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు...
## మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్.



విజయవాడ (జనం రిపోర్టర్ ): శుక్రవారం విజయవాడ బ్రాహ్మణ వీధిలోని తన కార్యాలయంలో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ , చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గాని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గాని ఇచ్చిన హామీలు నెరవేర్చని వ్యక్తి ఎవరంటే చంద్రబాబునాయుడు, మేము అధికారంలో వస్తే జగన్ కన్నా , వైసీపీ ప్రభుత్వం కన్నా మంచి పథకాలు ప్రవేశపెడతామని అని వాగ్దానం చేసి ఇప్పుడు ఆర్థిక పరిస్థితి బాగాలేదు అని చెప్పడం విడ్డూరంగ ఉందని, 30 సంవత్సరాలు ఇండస్ట్రీఅనిచెప్పే వ్యక్తి అతనికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి హామీలు ఇచ్చేటప్పుడు తెలియదా అంటూప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాడని అప్పుడు ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ప్రజల కోసం పాటుపడ్డ వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు, రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు శంకుస్థాపన చేసి కొన్ని ప్రారంభించారని మరికొన్ని వివిధ దశలో ఉంటే చంద్రబాబు ప్రభుత్వం మాత్రం వాటిని ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తుందని అని అన్నారు, ఇప్పటికైనా కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## రమాదేవి కుటుంబాన్ని సందర్శించిన ప్రజా రైట్ ఫోరం అధ్యక్షులు ఎగ్గడి శ్రీనివాస్

కరీంనగర్, (జనం రిపోర్టర్ ):నగరంలో నివాసముంటున్న రమాదేవి కుటుంబ సభ్యులను ఒంటెల సుమ, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, వారి అనుచరులు రమాదేవి కుటుంబ సభ్యులను అనేక రకాలుగా వేధింపులు బెదిరింపులు, దౌర్జన్యాలు అక్రమణాలు, అక్రమ నిర్మాణాలు ఇంటి హద్దుల చెరిపివేత బెదిరింపులు చంపుతామంటూ అనేక రకాలుగా అరాచకాలకు పాల్పడుతున్నారు. దీనికీ ప్రధాన కారణం ఒంటెల సుమ,ఒంటెల సత్యనారాయణ రెడ్డి వారి అనుచరులు నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమణ లో భాగంగా ఎస్వీ రెసిడెన్సి ఎదురుగా పేలుడు పదార్థాలను వినియోగించి భారీ పేలుళ్లకు పాల్పడ్డారు. స్థానికులు అనేకమందితో పాటు వీరు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. దానిపై కక్ష పెంచుకొని వారి ఇంటిని ఆక్రమించే ఉద్దేశంలో అనేకసార్లు అక్రమ నిర్మాణాలు చేస్తూ కూల్చుతో అదే పనిగా వాటిపై తప్పుడు ఫిర్యాదులు చేస్తూ అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ అనేక విధాలుగా వారిని వారి కుటుంబ సభ్యులను ఫిర్యాదుదారులను సాక్షులను దరఖాస్తుదారులను వేధింపులకు గురి చేస్తున్నారు. ఎప్పటికప్పుడు పోలీసులు, రెవెన్యూ, మునిసిపల్, అటవీశాఖ, ఎలక్షన్ కమిషన్ తో పాటు గవర్నర్ కి అనేకసార్లు ఫిర్యాదు చేయగా కేసు వెనక్కి తీసుకోవాలని నానా విధాలుగా వేధింపులు బెదిరింపులు జరుగుతూనే ఉన్నాయి. 9 ఆగస్టు2024 ఒంటెల సుమ, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, మహిళలు, పోలీసులు మరియు వారి అనుచరులు రమాదేవి ఇంటిపై దాడి చేసి హతమార్చే ప్రయత్నం చేశారు. వారి ఇంటి ఆవరణంలోకి మారణాయుధాలతో ప్రవేశించి చెట్లను కొట్టేస్తూ వస్తువులను ధ్వంసం చేసి గోడను కూల్చితూ అనేక రకాలుగా బూతులు తిడుతూ తీవ్రంగా భయబ్రాంతాన్ని సృష్టించి చంపుతామంటూ బహిరంగంగా హెచ్చరికలు చేసినారు. అదే రోజు ఫిర్యాదు చేయగా సీఐ జాన్ రెడ్డి ఏసీపి నరేందర్ పరిశీలించి ఆధారాలు సేకరించినారు. రాజీ కుదుర్చుకోవాలి లేకుంటే తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించి వెళ్లిపోయారు. నేటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయి. రాష్ట్రస్థాయి అధికారులతో పాటు బీసీ కమిషన్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎన్నికల అధికారితో పాటు రాష్ట్ర గవర్నర్ కి అనేక ఫిర్యాదులు చేసిన నేటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో భారీ ఎత్తున డబ్బులు చేతులు మారినాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నాటీ నుంచి నేటి వరకు అనేక సంఘాలు,న్యాయ నిపుణులు, ప్రొఫెసర్లు, మేధావులు మహిళా సంఘాలు రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు కుటుంబాన్ని సందర్శించి జరిగిన సంఘటనలపై వాస్తవాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని కోరిన యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది వెంటనే కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ప్రజా రైట్ ఫోరమ్ అధ్యక్షులు ఎగ్గడి శ్రీనివాస్ సభ్యులు కోరుచున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత
## -పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్



జూలపల్లి,(జనం రిపోర్టర్ ):జూలపల్లి మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన చింతమల్ల శ్యామ్ ఇటీవలే మరణించగా పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ స్థానిక నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జూలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు పొలగాని సతీష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెండ మల్లేశం, మేర శ్రీను, వంగపల్లి వెంకటరమణ, మహమ్మద్ అంకూస్, ఆయిల్ల రాజయ్య, అబ్బుమియ్య మరియు దళిత సామాజిక వర్గ కుల సంఘ పెద్దలు పాతకుల అనిల్, వీరయ్య, శంకర్, గీస శంకరయ్య, పాతకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన సూపర్ వైజర్ ని ఘనంగా సన్మానం చేసిన నర్సంపేట డిపో ఉద్యోగులు
### శుభాకాంక్షలు తెలిపిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ




వరంగల్ (జనం రిపోర్టర్) ఆర్టీసీ నర్సంపేట డిపోలో 38సంవత్సరాలనుండి కండక్టర్ నుండి ట్రాఫిక్ సూపర్ వైజర్ వరకు వివిధ హొదాలలో సుదీర్ఘ కాలం ఆర్టీసీ లో విధులు నిర్వర్తించి నర్సంపేట డిపోలో ట్రాఫిక్ సూపర్ వైజర్ గా పదవీ విరమణ చెందిన దాసి సత్యనారాయణ ని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆఫీస్ సిబ్బంది తో కలిసి మెమెంటో మరియు శాలువా, పూల దండ తో సన్మానం చేసి ప్రత్యేక బహుమతితో పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం డిపో సూపర్ వైజర్లు, ఆఫీస్ స్టాఫ్, గ్యారజ్ స్టాఫ్, సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి సిబ్బంది, డిపో ఉద్యోగులు అందరు శాలువాలు, పూల దండలు మరియు ఫోటో మేమంటో లతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. మహిళా ఉద్యోగులు కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేయడం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని , అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్ మరియు వరంగల్ రిజియన్ నుండి వివిధ డిపో లలో పనిచేస్తున్న సూపర్ వైజర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ అనారోగ్యంతో మృతి

గుడిబండ (జనం రిపోర్టర్ ):మండల పరిధిలోని కేకాతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ ముద్దలింగప్ప(65)గత నెల నుంచి అనారోగ్యంతో బాధపడుతు శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు విషయం తెలుసుకున్న సిడబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి కేకాతి గ్రామంలో ముద్దలింగప్ప కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు అనంతరం భౌతికకాయం వద్ద నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు వారితోపాటు మండల కన్వీనర్ నాగరాజు, కాంట్రాక్ట్ బూదిపల్లి నాగభూషణం, స్థానిక నాయకులు గంగన్న,జమ్మలబండ రాజు,కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు

# రైతు గోస ప్రభుత్వాలకు పట్టదా...




మెట్ పల్లి జనవరి 31 జనం రిపోర్టర్ : పసుపు బోర్డ్, పసుపుకు మద్దతు ధర, మక్కలు కొనాలని, చక్కెర ఫ్యాక్టరీ తెరవాలని రైతులు నిరసన తెలిపితే అప్పటి ప్రభుత్వం రైతులపై, రైతు ఉద్యమలకు సంబంధించిన వారిపై కక్ష పూర్వకంగా అక్రమ కేసులు నమోదు చేసిందని, అప్పుడు రైతు ఉద్యమంలో కలిసి పనిచేసిన ప్రస్తుత అధికార పార్టీకి చెందిన నాయకులు గత ప్రభుత్వం మాదిరిగానే రైతులను విస్మరించడం బాధాకరమని ఈ సందర్భంగా రైతు నాయకులు గోస వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రజా పాలన రైతు శ్రేయస్సు కోరే ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గం రైతులపై దృష్టిసారించి రైతు ఉద్యమ నాయకుల పై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ప్రభుత్వం ఎత్తివేయాలని ఈ సందర్భంగా రైతు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, కోడిపెల్లి గోపాల్ రెడ్డి, మారు మురళీధర్ రెడ్డి, బందెల మల్లయ్య, వేముల కర్ణాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కొమిరెడ్డి లింగారెడ్డి, అన్నాడి జలపతి రెడ్డి, ఏలేటి శంకర్ రెడ్డి, మహిపాల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 8న జరిగే జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష.



పొన్నూరు జనవరి 31. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శుక్రవారం మార్చి నెల 8వ తేదీన జరుగు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం పై న్యాయ సేవ సంస్థ అధ్యక్షుడు పొన్నూరు సివిల్ జడ్జి పవన్ కుమార్ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పోలీసులు, న్యాయవాదులు పాల్గొన్నారు. పోలీసులు న్యాయవాదులు 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ లోక్దాలతో మరిన్ని కేసులు పరిష్కారం అయ్యే విధంగా ప్రధానంగా పోలీసులు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పొన్నూరు బార్ అండ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మాదన్నపేటలో అనారోగ్యంతో ఎం సి పి ఐ యు సీనియర్ నాయకుడు మృతి

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎం సి పి ఐ శ్రేణులు




వరంగల్ (జనం రిపోర్టర్)నర్సంపేట మండలం , మాదన్నపేట గ్రామంలో శుక్రవారం ఎం సిపిఐ యు సీనియర్ నాయకుడు కామ్రేడ్ గాదగోని బాబు గారు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది .ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సభ్యులు గోనె కుమారస్వామి , పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దారపు రమేష్ , రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న ,రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధ ,కనకం సంధ్య , మహబూబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న ,నూకల ఉపేందర్ , నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్ , సీనియర్ నాయకులు నాగేల్లి కొమురయ్య ,కుసుంబ



బాపురావులు పార్తివ దేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ బాబు గారు పార్టీ సిద్ధాంతం కోసం , నమ్మిన ఆశయాన్ని వదలకుండా , పార్టీకి ఎంతమంది వెన్నుపోటు పొడిచిన వెరవకుండా , తుది శ్వాస వరకు అమరుల బాటలో నడిచాడు అన్నారు .తన వ్యక్తిగత జీవితంలో ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా వెనకకు తగ్గకుండా ,ఆదర్శవంతంగా నిలిచాడు అన్నారు .నాడు అమరజీవి కామ్రేడ్ ఓంకార్ నాయకత్వంలో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలు , పోరాటాల్లో కామ్రేడ్ బాబు చురుకుగా పాల్గొన్నారు .పార్టీపట్ల ప్రజల పట్ల , అచంచల విశ్వాసం కలిగిన కామ్రేడ్ గాధగొని బాబు గారి మరణం ప్రజా ఉద్యమాలకు , ఎంసీపిఐ యు పార్టీకి తీరని లోటు అన్నారు .వారి ఆశయ బాటల్లో తుది కంట వరకు కొనసాగుతామని ప్రతిజ్ఞ బూనారు .ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం ,అనుమాల రమేష్ కర్నె సాంబయ్య గుర్రం రవి ,ఆకుల రాజేందర్ ,కేశెట్టి శ్రీను , మొలుగురి ఐలయ్య ,కందికొండ సాంబయ్య ,దండు సమ్మయ్య ,కేశెట్టి పెద్ద సాంబయ్య, సూరయ్య ,మోటం సురేష్ కుక్కల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిలాన్ మొదటి జుమ్మగీ శుభాకాంక్షలు తెలిపిన..... స్నేహితులు



మడకశిర(జనం రిపోర్టర్ ):సౌత్ ఇండియాలోని పోమోగ్రనేట్ కన్సల్టెన్సీ లో మొదటి స్థానంలో ఉన్న ఎస్ ఎ జిలానీ మొదటి జుమ్మగి శుభాకాంక్షలు స్నేహితులు మరియు బంధుమిత్రులు తెలిపినారు.. జనవరి 26వ తేదీన జిలాన్ పెళ్లి వేడుకలు ఘనంగా స్నేహితులు మరియు సన్నిహితుల మధ్య కోలాహలంగా హిందూపూర్ నందు ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. పెళ్లి జరిగిన మొదటి శుక్రవారం కాబట్టి స్నేహితులు మహమ్మద్ అక్రం మరియు కిసాన్ ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్ మహమ్మద్ రఫిక్ మరియు వాజిద్ ఫుట్వేర్ అధినేత షేక్ వాజిద్ , మడకశిర ఆడిటర్ అక్రం జుమ్మాగీ శుభాకాంక్షలు మారుతి నగర్ నందు గల మజిదే నూరు నందు శుభాకాంక్షలు తెలిపారు

## ఘనంగా జూనియర్ అసిస్టెంట్ పదవి విరమణ వీడ్కోలు



రాజవొమ్మంగి, జనవరి 31 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం జూనియర్ అసిస్టెంట్ కాకూరి వరలక్ష్మి పదవి విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ,ఎస్ఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్,పాఠశాల గౌరవ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు,ఉపాధ్యాయులు అధ్యక్షతన కాకూరి వరలక్ష్మి పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు తొలుత ఆమెకు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది బంధువులు స్నేహితులు దుస్సాలువాతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు ఆమె మాట్లాడుతూ కాట్రావుపల్లి,రంపచోడవరం,వై రామవరం,ఎల్లవరం,గంగవరం,రాజవొమ్మంగి లలో విధులు నిర్వహించానని తెలిపారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం ఆమె గురించి పలువురు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే వారిని కొనియాడారు ఆమె రిటైర్మెంట్ జీవితం సుఖమయం కావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది, బంధువులు,స్నేహితులు ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు

## దేవాదుల నుంచి పైపుల ద్వారా వస్తున్న నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



వరంగల్ (జనం రిపోర్టర్ ):మేడపల్లి,మామిండ్ల చెరువు ల అయకట్టు రైతులకు యాసింగి పంటకి నీళు ఇవ్వాలని రైతులు నర్సంపేట శాసనసభ్యులు మాధవరెడ్డి ని కోరగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులను



వెంటనే రైతులకు నీళ్లు ఇవ్వాలని ఆదేశించగా వారం క్రితం పనులు ప్రారంభమై నేడు ఆయకట్టు రైతులకు యాసంగి పంటకు నీరు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు మరియు నల్లబెల్లి మండల నాయకులు గ్రామ నాయకులు మెగా ఇంజనీర్లు ఆదినారాయణ శివకుమార్ ఆయకట్టు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు



నందలూరు,(జనం రిపోర్టర్ ):మండలంలోని నాగిరెడ్డి పల్లె లో కొలువైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆలయ అర్చకులు మృత్యుంజయ శర్మ ఆధ్వర్యంలో మూలవిరాట్ కు పంచామృతాభిషేకము, ఉత్సవమూర్తులకు అభిషేకం,మూలమంత్ర హోమము నిర్వహించారు. సాయంత్రం 7 గం॥ అమ్మవారికి పుష్పయాగం నిర్వహించారు. రాజంపేట డి ఈ ఈ మిట్ట సురేంద్రనాథ్ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి, రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు, బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, టిడిపి అధికార ప్రతినిధి మేడా



విజయ శేఖర్ రెడ్డి, రాజంపేట డి ఈ ఈ సురేంద్రనాథ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, వైఎస్ఆర్సిపి వైస్ ఎంపీపీలు నాయన పల్లి అనుదీప్, తుమ్మల భావన, మండల కోఆప్షన్ సభ్యులు కరిముల్లా ఖాన్, వైసిపి మండల మహిళ అధ్యక్షురాలు పల్లె మాధవి, బిజెపి నాయకులు హిమగిరినాథ్ యాదవ్, పోతురాజు మస్తానయ్య, ఆలయ అధ్యక్షులు ఎంబలూరు నరసింహస్వామి, ఉపాధ్యక్షులు మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ,గెలివి నాగ సురేంద్ర కుమార్, మంచికంటి నారాయణ, గెలివి మల్లికార్జున శెట్టి, మేడ వెంకట కుమార్, ఎంబలూరు అనిల్ కుమార్, వల్లంకొండు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహార వితరణ



నందలూరు, (జనం రిపోర్టర్ ):మండల పరిధిలోని అరవపల్లె ఆర్ అండ్ బి బంగ్లా వద్ద శుక్రవారం అల్పాహారాన్ని అందజేశారు. లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు దివంగత అబ్బిగారి రాజేంద్రప్రసాద్ నాలుగవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబీకుల సౌజన్యంతో నందలూరు లయన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్బిగారి వేణుగోపాల్, లయన్ కుర్రా మణి యాదవ్, లయన్ మన్నెం రామమోహన్, లాయర్ నరసింహులు, లయన్ రాజా చారి, గంధం గంగాధర్,గుండు సురేష్,ముమ్మడిశెట్టి రమేష్,గొబ్బిళ్ళసుబ్బరామయ్యశ్రీరామ్ హరినాథ్, సునీల్ రెడ్డి, గురు ప్రసాదు, రామ్మోహన్ రెడ్డి, కానుకూర్తి వెంకటయ్య. తదితరులు పాల్గొనడం జరిగింది.

## పోగొట్టుకున్న సెల్ ఫోను అందజేత




కోరుట్ల, జనవరి 31 జనం రిపోర్టర్ : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామానికి చెందిన తోకల శేఖర్ గత సెప్టెంబర్ నెలలో కోరుట్ల బస్సు స్టాండ్ లో సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ మేరకు వెంటనే కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని, దీంతో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ చేసి శుక్రవారం బాధితుడికి ఏఎస్ఐ ఎండీ. అలీముద్దిన్ అందజేసినట్లు తెలిపారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్ లో సంప్రదిస్తే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించవచ్చని, మొబైల్ ఫోను పోగొట్టుకున్న వారు వెంటనే స్థానిక పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఏఎస్ఐ తెలిపారు.

## ఏలేశ్వరం గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శైలజ కి ఉత్తమ సేవా అవార్డు



ఏలేశ్వరం,(జనం రిపోర్టర్ ):ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం పట్టణంలోని స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సి హెచ్ సి సూపరిండెంట్ డాక్టర్ శైలజ కి ఉత్తమ సేవా అవార్డు వరించింది. ఈ సందర్భంగా, సిహెచ్సి చైర్మన్ వాగు రాజేష్, వైస్ చైర్మన్ జొన్నాడ వీరబాబు లు డాక్టర్ శైలజ ను శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కష్టపడి పనిచేసే వారికి అవార్డులు, రివార్డులు వెతుక్కుంటూ వచ్చి వరిస్తాయని, డాక్టర్ శైలజ పేషెంట్లను ఎంతో బాగా ట్రీట్ చేస్తారని, ఈ అవార్డుకు ఆమె వందకు వంద శాతం అర్హురాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం పట్టణ కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి ల తోపాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షునిగా సి ఎల్లయ్య.



రంగారెడ్డి జిల్లా జనం రిపోర్టర్ (జనం రిపోర్టర్ ): శుక్రవారం నాడు మండల ప్రజా పరిషత్ భవనంలో పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షులు, శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన శంకర్పల్లి మండల పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. శంకర్ పల్లి మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షునిగా మోకిలా గ్రామ పంచాయతీ కార్యదర్శి, సి ఎల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి సి ఎల్లయ్య మాట్లాడుతూ మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శుల యొక్క సమస్యలు తీర్చడానికి ముందుంటానని ఆయన తెలిపారు. నన్ను పంచాయతీ సెక్రటరీ సంఘం మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నటువంటి జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ కి, శంకర్పల్లి మండలంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పంచాయతీ సెక్రటరీలకు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీల సంఘ అధ్యక్షుడు సి ఎల్లయ్య , కార్యదర్శి శరణ్, ట్రెజరర్ ప్రమీల, ఉపాధ్యక్షులు సి సుదర్శన్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, సత్యనారాయణ, రియాజ్, రమ్య, దివ్య, పుష్పలత, తిమ్మారెడ్డి,మహేందర్ రెడ్డి,నవీన్,హమీద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఏలేశ్వరం టౌన్ మున్సిపల్ చైర్ పర్సన్ అలమండ చలమయ్యను జిల్లా బిజెపి నాయకులు పరామర్శ



ఏలేశ్వరం(జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం టౌన్ మున్సిపల్ చైర్ పర్సన్ అలమండ చలమయ్య బ్రెయిన్ కు ఇటీవల ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ , కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు , ఏలేశ్వరం టౌన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పైల అయ్యప్ప, ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షుడు నీలి సురేష్ తదితరులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు.వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.చిలుకూరి రామ్ కుమార్ మాట్లాడుతూ, సీనియర్ రాజకీయ నాయకులైన అలమండ చలమయ్య ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆయన ఆకాంక్షించారు.

## దరఖాస్తు చేసిన ప్రతి రైతుకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి



మడకశిర (జనం రిపోర్టర్ ):శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆనందంగా రెడ్డి విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేశారు గురువారం రాత్రి అమరాపురం మండలం శివరం గ్రామ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన సబ్ స్టేషన్ చార్జి చేయడానికి వచ్చిన సత్య సాయి జిల్లా సూపరెట డెంట్ ఇంజనీర్ మరియు హిందూపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లకు వినతి పత్రం అందించి సమస్యలను వివరించారు వినతి పత్రంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్ఫార్మర్లు , ఇతర సామాగ్రిని అందించాలని కోరారు ప్రస్తుతం వచ్చిన ట్రాన్స్ఫార్మర్లు అధికార పార్టీ నాయకులకు ఇచ్చిన వాటిని స్వాధీనం చేసుకొని హేతుబద్ధంగా అర్హులైన వారికి కేటాయించాలని కోరారు ఇప్పటికే రైతులకుఅందించిన ట్రాన్స్ఫార్మర్లకు అవసరమైన సామాగ్రి లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయని, ఆమిదాల గొంది మెళవాయి, గౌడనహల్లి పంచాయతీలలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ల ను ఉదహరించారు నిర్మాణం పూర్తి అయినా సబ్ స్టేషన్ లను వెంటనే చార్జ్ చేయాలని డిమాండ్ చేశారు శివరం మరియు వైబిహల్లి సబ్ స్టేషన్లను కొత్తగా చార్జు చేసిన సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును పగటిపూటే 9 గంటలు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యల వెంటనే పరిష్కరించకపోతే చట్టపకారం రైతులు వారికున్న వ్యవస్థలను న్యాయం కోసం ఆశ్రయించాల్సి వస్తుందని తెలియజేశారులో వోల్టేజ్ సరఫరా సమస్యలను పరిష్కరించాలని తెలిపారు ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మాట్లాడుతూ నాలుగు రోజుల్లో లో వోల్టేజ్ మరియు సరఫరాలో అంతరాయాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు నూతనంగా ఏర్పాటు చేసి చార్జ్ చేసిన కదిరేపల్లి సబ్ స్టేషన్ పరిధిలో తలెత్తిన సమస్యలపై సంబంధిత అధికారులతో సంప్రదించి శుక్రవారం మే నూతన సబ్ స్టేషన్ లో ఏర్పడిన సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి తో పాటు తో రైతు ప్రతినిధులు దశనాథరెడ్డి అక్కంపల్లి నాగభూషణ్ ,రంగధాంరెడ్డి గుడ్డంపల్లి దేవరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## శంకర్పల్లి: వార్డు సమస్యలను పరిష్కరిస్తా: కమిషనర్ యోగేష్ నాయక్

రంగారెడ్డి జిల్లా జనం రిపోర్టర్ (జనం రిపోర్టర్ ):చిన్న శంకర్పల్లి వార్డు సమస్యలను పరిష్కరిస్తానని శంకర్పల్లి నూతన మున్సిపల్ కమిషనర్ యోగేష్ నాయక్ అన్నారు. ఈరోజు మున్సిపల్ %దీ=ూ% ఎస్సీ సెల్ అధ్యక్షులు వన్నెపాగ విజయ్ కుమార్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కమిషనర్ వెల్లడించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్, కమిషనర్ యోగేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్వోదయ కాలనీలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం



వేటపాలెం, జనవరి 31 (జనం రీపోటర్ ): మండల పరిధిలోని సర్వోదయ కాలనీలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం తహశీల్దార్ పి పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సమాజంలో పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కు కల్పించిందని ప్రతి ఒక్కరూ దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్వోదయ కాలనీలో ఎస్టీ వర్గానికి చెందిన యానాదులతో ప్రత్యక్షంగా కలిసి మాట్లాడటం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా వారికి ఉన్న సమస్యలను తెలియజేయాలని లేనిపక్షంలో అర్జీ రూపంలో కార్యాలయంలో నైనా సమర్పించాలని కోరారు. కొన్ని రోజులు క్రితం యానాదులలో ఆధార్ కార్డులు లేనివారికి బర్త్ సర్టిఫికెట్లు అందించడం జరిగిందని, వారు ఆధార్ కార్డులు తీసుకున్నారా అని విచారించడం జరిగింది. వీరిలో కొందరు నీటి సమస్యపై ప్రశ్నించగా దాని పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. పిల్లలను చదువుకోవడానికి పంపాలని విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మా భూములు మాకు ఇప్పించండి వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన ఎన్కేపల్లి రైతులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):మా భూములను కబ్జా చేసి ప్లాట్లు చేస్తున్నారు, అడిగితే రౌడీలతో చంపుతామని బెదిరిస్తున్నారు. మా భూములు మాకు ఇప్పించి న్యాయం చేయాలని పూడూరు మండలం ఎనకేపల్లి దళిత రైతులు వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కు వినతి పత్రం సమర్పించారు. పత్రాలు పరిశీలించిన అదనపు కలెక్టర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శుక్రవారం నాడు పూడూరు మండలం ఎంకేపల్లి గ్రామానికి చెందిన దళిత రైతులు మన్నెగూడ పెంటయ్య, కంతల భీమయ్య, బుజ్జమ్మ, ఆనందం, మాలే భీమయ్య, విజేందర్, పులేందర్, తదితరులు తమ పూర్వీకుల నుండి సంక్రమించిన ఇనాం పట్టా సర్వేనెంబర్ 115 లో రియాల్టర్ లు అయిన బర్కత్ అలం ఖాన్, తండ్రి హైమత్ అలం ఖాన్, మల్లీ యువరాజు, హైదర్, సుధాకర్ రెడ్డిలు మైరాన్ వెంచర్ పేరుతో తమ భూములను అక్రమంగా ఆక్రమించి మీ పూర్వకలు మాకు అమ్మినారంటూ కొందరి పేర్లపై తప్పుడు పత్రాలు సృష్టించి మొత్తం 19 ఎకరాల భూమిని కబ్జా చేశారని, అందులో అమ్మని భూమి 14 ఎకరాలకు కూడా రాత్రికి రాత్రి బౌండర్ నిర్మించారని, అడగడానికి వెళ్ళిన తమపై ప్రైవేట్ రౌడీలతో చంపుతామని బెదిరిస్తున్నారని వారు అదనపు కలెక్టర్ కు తెలిపారు. అయితే సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ లింగా నాయక్ ఆర్డీవో ద్వారా విచారణ జరిపించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ తో మహనీయులకు ముసుగులు





పెదకాకాని (జనం రిపోర్టర్ ): పెదకాకాని మండలంలో నంబూరు వెనిగండ్ల కొప్పురావూరు తక్కెలపాడు ఉప్పలపాడు చుట్టుపక్కల ఉన్నటువంటి మండల కేంద్రంలో మహనీయులకు పంచాయతీ వారు ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ రావడంతో ముసుగులు వేయడం జరిగింది



ఇంతకాలం మహనీయులు విగ్రహాల ఏర్పాట్లు పెదకాకాని సెంటర్లో ఏర్పాటైనటువంటి మహనీయులకు ఒకసారిగా ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ రావడంతో మహనీయులకు ముసుగులు వేయడం చర్చని అంశంగా ప్రజలు మాట్లాడుకోవడం అలాగే జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కృష్ణ గుంటూరు జిల్లాల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది గత రెండు రెండుసార్లు ఎమ్మెల్సీగా ఎన్నికైనటువంటి కే. స్. లక్ష్మణ్ రావు రెండు పర్యాయములు ఎమ్మెల్సీ గా గెలుపొందటం ఇప్పుడు ఆ స్థానంకు మరల ఎమ్మెల్సీ ఎన్నికలు రావడం కూటమి అభ్యర్థిగా టిడిపి పార్టీ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేయటం వలన ఒక్కసారిగా ఎన్నికల వాతావరణంలోకి వెళ్ళటం ప్రజలు చర్చ నియాంసంగా మాట్లాడుకుంటున్నారు ఒక పక్కన బలమైన అభ్యర్థిగా ప్రోగ్రెస్ డెమోక్రసీ ఫ్రంట్ మరియు వివిధ ప్రజా సంఘాలు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు అలాగే కూటమి అభ్యర్థిగా టిడిపి నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ గత మూడు నెలలుగా అనేకమైనటువంటి సంఘాలతో సమావేశంలో ఏర్పాటు చేసుకుంటూ గెలుపొందుడం కోసం సాయ శక్తుల ప్రయత్నంలో ప్రజా సంఘాలు వివిధ పార్టీలతో మమేకమై జోరును పెంచడం ఆక్రమంలోనే పెద్దకాకాని మండలంలో పోటాపోటీగా ఉండే పరిస్థితి కనపడుతుందని ప్రజలు మాట్లాడుకోవడం చర్చనీయాంశంగా మారింది

## కొటాల గూడెంలో సిసి రోడ్ పనులు ప్రారంభించిన శాసన సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):వికారాబాద్ మండలం కోటల గూడెంలో నూతన సిసి రోడ్డును ప్రారంభోత్సవంలో పాల్గొన్న తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మరియు మండల అధ్యక్షులు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ నాయక్, మైపాల్ రెడ్డి,గురువారెడ్డి వేణుగోపాల్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు, కొటాల గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్, మాజీ మాజీ సర్పంచులు, రాములు నాయక్, రాఘన్ నాయక్, వేమారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారుల దెబ్బకి వాహనదారులు అగచాట్లు



పెదకాకాని (జనం) రిపోర్టర్ పెదకాకాని మేజర్ గ్రామపంచాయతీ విజయవాడ గుంటూరు మధ్యలో ఉన్నటువంటి ఆటోనగర్ వ్యాపారులు పెదకాకాని పోలీస్ స్టేషన్ వద్ద నుండి ఆటోనగర్ గడ్డిపాడు తదితర గుంటూరు వరకు పండ్ల వ్యాపారులు కొబ్బరి బొండం వ్యాపారులు పుచ్చకాయ వ్యాపార దారులు ఇతర వ్యాపారస్తులు వీధి వ్యాపారాలు చేసుకుంటూ రోడ్డును సైతం ఆక్రమించుకుంటూ సర్వీసు రోడ్డు నే కాలిబాట లేకుండా సర్వీస్ రోడ్డు మీదకి ఐదు అడుగుల నుంచి ముందుకు వచ్చే ప్రయత్నం వ్యాపారాలు చేసే ప్రయత్నం చేస్తున్న పట్టించుకోని పోలీసు



అధికారులు పంచాయతీ వారు అలాగే మున్సిపల్ అధికారులు వీరి ఆగడాలకు హద్దు లేకుండా పోతుంది ఒక పక్కన వాహనదారులు అనేకమైన ఇబ్బందులు పడుతూ సాయంత్రం వేళలో ఉదయం పూట బళ్ళు రద్దీ ఎక్కువ కావడంతో ఏం జరుగుతుందని ఒక పక్కన భయంతో ప్రయాణం చేస్తూనే అనేకమైన యాక్సిడెంట్లు జరుగుతున్నప్పటికీ కూడా వీధి వ్యాపారులు నడిరోడ్డు మీద వ్యాపారాలు కొనసాగిస్తున్న చోద్యం చూస్తున్న అధికారులు వీధి వ్యాపారాలు బరితెగించే విధంగా మరీ నడిరోడ్డు మీద ఐదు అడుగుల మేర తోపుడుబండ్లను పండ్లబండ్లను కొబ్బరిబోండాల బండ్లను ముందుకు తీసుకువచ్చి రోడ్డుమీద నడవడానికి కూడా దారి లేకుండా ఇబ్బంది కలిగే విధంగా ఉన్నప్పటికీ కూడా నిరంతరము రద్దీగా ఉండే ప్రాంతమైన పెదకాకాని నుంచి బస్టాండ్ వైపు వెళ్లే దాకా ఎన్ని వ్యాపారాలు నిర్వహిస్తున్న పంచాయతీ వారు కానీ మున్సిపల్ అధికారులు కానీ ఏ విధంగా చేతులు మారుతున్నాయో వారికి ఏ విధంగా ముడుపులు ఇస్తున్నారు అర్థం కాని పరిస్థితి ఒక పక్కన యాక్సిడెంట్ రూపంలో ఇబ్బంది పడుతున్న ఒక పక్కన కాలేజీకి వెళ్తున్న కాలేజీ బస్సులు ఉద్యోగాలకు వెళ్తున్న ఉద్యోగస్తులు అనేకమంది నిరంతరము రద్దీగా ఉండే ప్రాంతమైనప్పటికీ కూడా సరైన విధానం లేక అనేకమంది ప్రజలు హాస్పటల్ ప్రాంతం అయినప్పటికీ కూడా ఈ రద్దీలో ఒక పది నిమిషాలు ఆగితే కిలోమీటర్ పైన ట్రాఫిక్ ఆగే పరిస్థితుల్లో చోద్యం చూస్తున్నటువంటి పోలీసు అధికారులు మున్సిపల్ మరియు పంచాయతీ అధికారులు వీరపైన తగులు చర్యలు తీసుకొని వ్యాపారాలకు అనువైన ప్రాంతాన్ని వారికి కేటాయిస్తే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కి ప్రత్యేక పూజలు



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):బాపట్ల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆత్మార్పణ మహోత్సవం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,మాజి పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు,బూర్లె రామసుబ్బారావు మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ నిర్మలకుమారికి ఘనంగా సత్కారం.



నార్పల సింగనమల(జనం రిపోర్టర్ ):గత మూడున్నర సంవత్సరాలుగా సింగనమల ఎంపీడీఓ గా విధులు నిర్వహించిన నిర్మలకుమారి నేడు శుక్రవారం పదవీవిరమణ సందర్భంగా తహసీల్దార్ బ్రాహ్మయ్య.ఎంపిపి యోగేశ్వరి. ఇంచార్జ్ ఎంపీడీఓ ఏ. భాస్కర్.మండల వ్యసాయఅధికారి ఎన్ అన్వేష్ కుమార్. వైఎస్ఆర్సిపి మండల నాయకుడు బొమ్మనశ్రీరామిరెడ్డి. టీ డి పి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ.ఏ పి ఓ శ్రీదేవి. ఏ పి ఎం వీరనారప్ప. పశువైద్యాధికారి కిరణ్ కుమార్ రెడ్డి.పంచాయతీ కార్యదర్శి లీలారాణి. సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి.ఎం పి డి ఓ కార్యాలయం అధికారులు. మండల వ్యాప్తంగా పనిచేస్తున్న అధికారులు. ఉద్యోగులు. పాలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ దంపతులు నిర్మలకుమారి పి. రంగనాయకులు ను శాలవాతో సత్కరించి పూల బొకేలు అందించి ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ సాంస్కృతిక వారధి, భాషా సాంస్కృతిక శాఖల ఆద్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని అంబెడ్కర్ చౌరస్తాలో జరిగిన ప్రజా యుద్ద నౌక స్వర్గీయ గద్దర్ 77వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్..!!



(జనం రిపోర్టర్ ): తెలంగాణ సంస్కృతిక భాష ఆద్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని వికారాబాద్ పట్టణంలోని చౌరస్తాలో జరిగిన ప్రజా యుద్ధ నౌక స్వర్గీయ గద్దర్ 77వ జయంతి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ



నారాయణరెడ్డి, ఆర్డీవో వాసుచంద్ర, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఆర్టిఐ మెంబర్ జాఫర్, డి పి ఆర్ ఓ చెన్నమ్మ, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు.ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ తన సందేశంలో..ప్రజా యుద్ధ నౌక స్వర్గీయ గద్దర్ గారి 77 వ జయంతి సందర్భంగా వారికి నా నివాళులు. గద్దర్ మాకు బంధువులు, గద్దర్ తో నాకు నలబై సంవత్సరాల అనుబంధం ఉన్నది.గద్దర్ అనేది ఒక పేరు కాదు కెరటం, సమాజంలో జరుగుతున్న అన్యాయంపై పాట రూపంలో తిరగబడిన బల్లెం. గద్దర్ తో రాజకీయ నాయకులకు సిద్దాంతాల మీద విభేదాలు ఉండవచ్చు, కానీ బడుగు, బలహీన వర్గాలకు న్యాయం కోసం గద్దర్ పోరాడిన బాట మాత్రం అందరికి ఆదర్శం. దొరతనాన్ని ఎదిరించి గజ్జె కట్టి పాట పాడినా, తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా ఊరూరా తిరుగుతూ ప్రజలను చైతన్యవంతం చేసినా అది సమాజాన్ని మేల్కొలిపే ఉద్యమమే.ప్రజా ప్రభుత్వం వచ్చాక గద్దర్ ని కళాకారుడిగా, తెలంగాణ ఆస్తిగా గుర్తించింది. సినిమా కళాకారులకు గద్దర్ అవార్డులను ప్రధానం చేయాలని నిర్ణయించింది. గద్దర్ కుమార్తె వెన్నెలను తెలంగాణ సాంస్కృతిక సారథిగా నియమించింది. పాట ఉన్నంత వరకు గద్దర్ మనందరి మనసులలో ఉంటారని తెలియజేస్తూ గద్దర్ కి నా జోహార్లు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com